# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

సోమవారం 31, మార్చి 2025 | 16 పేజీలు




## ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందిస్తాం

సన్న బియ్యంతో పాటు ఇందిరమ్మ అభయ హస్తం

గ్రామస్తులతో డిప్యూటీ సీఎం ఆత్మీయ పలకరింపులు

16వ పేజీలో...





# శాస్త్రోక్తంగా ప్రారంభమైన రాములోరి.. బ్రహ్మోత్సవాలు

**మొదటి రోజు మృత్సంగ్రహణం,వాస్తుపూజతో అంకురార్పణ**

**ఉగాది పర్వదినం రోజున భద్రాద్రిలో బారులు తీరిన భక్తజనం**

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో జరిగే వసంత పక్ష ప్రయుక్త నవాహ్నిక శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ చేశారు.తొలుత పవిత్ర గోదావరి నది నుండి పుణ్య జలాన్ని తీర్థబిందెతో మేళతాళాల మధ్య తీసుకువచ్చారు. అదేవిధంగా శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను దేవస్థాన ఆవరణంలోని బేడా మండపానికి భక్తుల జయ జయధ్వానాల నడుమ పల్లకీలో తీసుకుని వచ్చి వేదికపై ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, ఋత్విక్ వరణం, రక్షాబంధనం, స్నపన తిరుమంజనం క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు.



2వ పేజీలో...



# అంతర్మధనంలో.. అన్నలు

**వరస ఎన్ కౌంటర్లు...లొంగుబాట్లతో సతమతం**


**మావోయిస్టు ఉద్యమానికి భారీ నష్టం..**

**బీజాపూర్ లో 50 మంది మావోయిస్టులు లొంగుబాటు**

చర్ల : మార్చి 30 (ప్రభాతవార్త)

రెండు దశాబ్దాల పాటు బస్తర్ దండకారణ్యాన్ని ఎదురు లేకుండా తమ కనుసన్నల్లో పాలించిన మావోయిస్టు పార్టీ నేడు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది.వరుస ఎన్ కౌంటర్లు లొంగుబాట్లతో వందల మంది పార్టీ సభ్యులను మీలీషియా సభ్యులను గ్రామ కమిటీలను కొల్పోతుంది..ఇటువంటి పరిస్థితి లో ఉద్యమాన్ని దండకారణ్యం నుండి నడిపించాలా లేక

2వ పేజీలో...



2వ పేజీలో...

# అన్ని జిల్లాల్లో పామాయిల్ ఫ్యాక్టరీలు

సత్తుపల్లి మార్చి 30 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో రైతులకు అందుబాటులో ఉండేందుకు గాను పామాయిల్ ఫ్యాక్టరీలు నిర్మించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ చేనేత సహకార జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని ఏం సూరు మండలం కల్లూరు గూడెం గ్రామంలో 150 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆయిల్ పెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి పై విధంగా అన్నారు.

**రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు**

**ఏప్రిల్ నుండి టన్ను 21 వేల రూపాయలు**


**జూన్ నాటికి గోదావరి జలాలు**

**పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన సభలో మంత్రి తుమ్మల**

# అన్ని జిల్లాల్లో పామాయిల్ ఫ్యాక్టరీలు

(మొదటి పేజీ తరువాయి..)

రైతులు పండించే పామాయిల్ గెలలు ఫ్యాక్టరీకి 24 గంటల్లోనే అందించాలని ఏమాత్రం ఆలస్యమైనా ఆయిల్ శాతం తగ్గిపోయే ప్రమాదం ఉన్న దృష్ట్యా ప్రతి జిల్లాలో ఆయిల్ ఫీడ్ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందని మంత్రి తుమ్మల అన్నారు. ప్రస్తుతం ఆయిల్ శాతం 19. 44 !! ఉందని దీన్ని 20!! పెంచినట్లయితే క్రమంగా ధర కూడా పెరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పామాయిల్ పంటలు 10 లక్షల ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారని భవిష్యత్తులో ఇది 20 లక్షల ఎకరాల్లో సాగు చేసే విధంగా కృషి చేస్తున్నామనితుమ్మలన్నారు. అన్ని ప్రాంతాల్లో పామాయిల్ పంట విస్తరిస్తే చల్లటి వాతావరణంతో పాటు రైతులు కూడా ఆనందంతో సంతోషిస్తారని ఈ సందర్భంగా తుమ్మలన్నారు.ఏప్రిల్ నెల నుండి టన్ను 21 వేలు... ఏప్రిల్ నుండి పామాయిల్ టన్ను 21 వేల రూపాయలు రైతులకు అందించే విధంగా కృషి చేయాలని ఆయిల్ పేడ్ ఎండి యాస్మిన్ భాషను మంత్రి తుమ్మల ఆదేశించారు. తాను పామాయిల్ పంట వేసిన తొలి రోజుల్లో టన్ను 12000 రూపాయలు ధర ఉండేదని అది ఇప్పుడు టన్ను 21 వేల రూపాయలు వరకు పెరిగిందని ఈ పంట రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని మంత్రి తుమ్మల రైతులను సూచించారు. ఉద్యానవన పంటల సాగు చేయటంలో దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మిగులుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.జూన్ నాట్ కి గోదావరి జలాలు... సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి నియోజకవర్గానికి వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలు తీసుకొచ్చి అన్ని చెరువుల్లో నిప్పుతామని మంత్రి తుమ్మల రైతులకు భరోసా ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో గోదావరి జలాలు తీసుకొచ్చి చెరువులన్నీ నింపి





రైతులు పొలాల్లో సస్యశ్యామలం చేయటమే నా జీవిత ఆశయం అని ఈ సందర్భంగా తుమ్మల అన్నారు. రేగళ్లపాడు నర్సరీలో మొక్కలు రికవరీ చేసాం.. సత్తుపల్లి మండలం రేగళ్లపాడు నర్సరీలో ఆఫ్ టైప్ మొక్కలు స్థానంలో ఆ దేశం నుంచి మొక్కలు రికవరీ చేశామని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల అన్నారు. మూడేళ్లలో ఆఫ్ టైప్ మొక్కలు గుర్తించే విధానం కాకుండా ఏడాదిలోపునే సైంటిస్టులు తీసుకొచ్చి అట్టి మొక్కలను గుర్తించాలని ఆ విధంగా చేస్తే రైతులకు ఏ విధమైన నష్టం వాటిల్లదని తుమ్మల ఆయిల్ ఫిడ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద మాట్లాడుతూ కల్లూరుగూడెంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ వాళ్ళ ఈ ప్రాంతం యువత యువకులకు ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఈ ప్రాంతంలోని రైతులను లక్షాధికారులు చేయటమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆమె అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, నీరజ చౌదరి, రాష్ట్ర ఆయిల్ పెట్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆయిల్ పే డ్ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ భాష ఆయిల్ పెడజనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి ప్రాజెక్ట్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి జిల్లా ఆయిల్ పేడ్ మేనేజర్ నాగబాబు అప్పారావుపేట ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ ప్రముఖ రైతులు బండి గురునాథ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సోమిరెడ్డి, రాచూరు గంగరాజు చల్లగుండ్ల నరసింహారావు వెల్ది జగన్మోహన్రావు అధికారులు అనధికారులు నియోజకవర్గం నుండి రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

# అంతర్మధనంలో అన్నలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇతర ప్రాంతాలకు వలస( సేఫ్ జోన్ ) కి కొంతకాలం తలదాచుకోవాలి అన్న ఆలోచనలో మావోయిస్టు పార్టీ ఇన్నట్లు తెలుస్తుంది.వలస వెళ్లడమా ఇక్కడే ఉండి ఉద్యమాన్ని ఎదుర్కోవడమా మావోల దారెడు అన్న ఆలోచన సానుభూతిపరుల్లో అభిమానుల్లో అలోచన రేకెత్తిస్తుంది.. దేశవ్యాప్తంగా మావోయిస్టు ఉద్యమం తగ్గుముఖం పట్టే సంకేతాల మధ్య ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. 50 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను వదిలి భద్రతా దళాలకు లొంగిపోయిన ఘటన సంచలనం గా మారింది. వీరిలో ప్రధానంగా ఏరియా కమిటీ సభ్యులు శిలిబితి ( పిపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ) శిలిబితి బెటాలియన్ 01 !! కంపెనీ 02, 07 సభ్యులు.నేషనల్ పార్క్ ఏరియా కమిటీకి చెందిన తిదిలీ స్థాయి నాయకులు ఉన్నారు.లొంగిపోయిన మావోయిస్టులపై 68 లక్షల రివార్డు ఉంది.లొంగుబాటుకు ప్రధాన కారణాలను చూస్తే భద్రతా దళాల ఒత్తిడి ఒకవైపు ,కొత్త పోలీసు శిబిరాల ఏర్పాటు మరో వైపు.అభివృద్ధి కార్యక్రమాలు రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాలుమావోయిస్టు పార్టీలో విభేదాలు అవిశ్వాసం పెరుగుతున్న కారణాలు ప్రదానం గా మావోయిస్టు పార్టీ కి వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి.ప్రధానంగా పోలీసులు ఆదివాసి గ్రామాల్లో ప్రజలను చైతన్య పరిస్థితి ప్రోగ్రాం లాంటి నిర్వహించడమే కాకుండా మావోయిస్టులకు సహకరించొద్దని జనజీవన స్రవంతిలో మావోయిస్టు కలవాలని ఇంటికి వెను తిరగాలని ప్రచారం రూపొందుకోవడం ప్రధానంగా ఈ లొంగుబాటులకు కారణంగా కనిపిస్తుంది.ఇప్పటి వరకు ప్రభుత్వ అధికార గణాంకాల ప్రకారం 2024 సంవత్సరం నుండి ఇప్పటి వరకు 656 మంది మావోయిస్టులు అరెస్టు కాగా346 మంది లొంగుబాట్లు జరిగాయి.141 ఎదురు కాల్పుల్లో మృతి చెందారు.ఈ ఏడాది 2025 (జనవరిమార్చి) వరకు 153 మంది అరెస్టు 157మంది లొంగిపొయారు. 83 ఎదురు కాల్పుల్లో మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు.మావోలొంగుపొయిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో బస్తర్ ఐజి సుందర్ రాజ్ మాట్లాడుతూ ఇది ప్రభుత్వ పునర్వాస విధానం మరియు భద్రతా దళాల విజయమని చెప్పారు. మావోయిస్టుల లొంగుబాటుతో ఆ ప్రాంతంలో శాంతి నెలకొనటానికి ఇది మంచి సూచన అని పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని భవిష్యత్తులో వీరికి మరిన్ని పునరావాస పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

భద్రతా వ్యూహాలు భవిష్యత్ ప్రణాళికలు చూస్తే ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేస్తూ కొత్త పోలీస్ శిబిరాలను ఏర్పాటు చేస్తోంది. మావోయిస్టుల ప్రభావాన్ని తగ్గించేందుకు, విద్య, వైద్యం, రహదారుల నిర్మాణంపై దృష్టి పెట్టింది.కాగా మావోయిస్టులు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు..ఇటీవల మావోయిస్టు పార్టీ ఛత్తీస్గఢ్ కమిటీ కేంద్ర కమిటీ.జగన్ లో పేరుతో వరుస లేఖలు.. అలాగే పోలీసు వాహనాలు ముఖ్యంగా బీజాపూర్ జిల్లా గొర్ల అడవి ప్రాంతంలో పోలీసు వాహనంపై ఐడి దాడి సంచలనంగా మారింది మరోవైపు లేఖలో మైనర్లు సైతం మావోయిస్టు పార్టీ వైపు చూస్తున్నారని. నవరత్నం మావోయిస్టు పార్టీకి అవసరమని అలాగే రిక్రూట్మెంట్లు సంబంధించి.. ముఖ్యంగా ట్రైనింగ్ చేస్తున్న మావోయిస్టుల వీడియో అంతర్జాలంలో వైరల్ గా మారటం మావోయిస్టు పార్టీ వ్యూహం ఏంటనేది కొంత అనుమానాలు దారి తీస్తుంది అయితే మావోల వ్యూహాలకు ప్రతి వ్యూహాలు రచిస్తూ దండకారణ్యంలోకి భద్రతా బలగాలు దూసుకెళ్తున్నాయి.

భద్రత బలగాలు 2026 మార్చి 30 కల్లా మావోయిస్టు పార్టీ రూపురేఖలు లేకుండా చేస్తామని మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటనతో భద్రత బలగాలు అడవుల్లో భారీగా సోదాలు నిర్వహిస్తున్నాయి..ఐతే ఐదు ఆరువేల మందికి పైగా అడుగడుగున అడవిని జలవబడుతున్నాయి అంటే భద్రతా బలగాలు ఏ రీతిలో మావోయిస్టులపై విరుసుకు పడుతున్నాయంటే అర్థం అవుతుంది.అందుకు ఈ మధ్యకాలంలో జరిగిన వరస ఎన్ కౌంటర్లే ఉదాహరణ. ఏదైనాప్పటికీ వరుస ఎన్కౌంటర్లు వరుస లొంగుబాట్లు వరుస అరెస్టుల తో మావోయిస్టు పార్టీ కి భారీ నష్టం వాటిల్లుతుందని చెప్పవచ్చు.



# శాస్త్రోక్తంగా ప్రారంభమైన భద్రాద్రి రాముల వారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి..)





ఏప్రిల్ 6న జరిగే స్వామివారి కళ్యాణ క్రతువులో పాల్గొనే రుత్వికులకు, అర్చకులకు దీక్షా వస్త్రాలు దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి శ్రావణ్‌కుమార్ అందచేశారు.అదేవిధంగా సాయంత్రం అనంతరం శ్రీస్వామి వారి తిరువీధి సేవలో భాగంగా ఉత్సవమూర్తులను కల్పవృక్షవాహనంపై ఆశీనులను చేసి వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, భక్తుల జయ జయ జయ ధ్వానాల నడుమ ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి తాత గుడి సెంటర్‌లో ఉన్న గోవిందరాజు స్వామి గుడి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ మత్సంగ్రహణం(పుట్ట మన్ను) సేకరించి ఆలయంలో వాస్తు పూజ,పుణ్యాహవచనం పూజా కార్యక్రమంతో అంకురార్పణ మహోత్సవాన్ని ప్రారంభించారు.

**-ఉగాది పర్వదినం రోజున భద్రాద్రిలో బారులు తీరిన భక్తజనం**

ఆదివారం శ్రీవిశ్వావసు నామ సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకుని అనేకమంది భక్తులు శ్రీస్వామి వారి దర్శనార్ధం భద్రాద్రి విచ్చేసారు. వీరి రాకతో భద్రాచలం పురవీధులన్ని శ్రీరామ జయ రామ జయ జయ రామ అనేస్మరణతో మారుమ్రోగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం యంత్రాంగం చర్యలు చేపట్టారు. నూతన సంవత్సరం ఎటువంటి ఆటుపోట్లు ఎదురవ్వకుండా సుఖశాంతులు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని శ్రీసీతారామచంద్రస్వామి వారిని వేడుకున్నారు. కాగా అర్చకస్వాములు ఉదయం ఉగాది ప్రసాద వితరణ గావించారు. కాగా ఏప్రిల్ 5వ తేదీ సాయంత్రం ఎదుర్కోళ్ళు ఉత్సవం,ఏప్రిల్ 6 న శ్రీరామనవమి,ఏప్రిల్ 7 న పట్టాభిషేకం ఉత్సవాలను ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా యావన్మంది భక్త జన సందోహం నడుమ మిథిలా ప్రాంగణంలో చేయనున్నారు. ఈసారి సుమారు లక్షమంది వరకు భక్తులు రామయ్య కల్యాణానికి రానున్నారనే అంచనాతో అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు.

# అగ్నిప్రమాదంలో ఆరు ఇండ్లు దగ్ధం

**- రూ.25లక్షల ఆస్తినష్టం**

**- నిరాశ్రయులైన పలు కుటుంబాలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పెరాయిగూడెం గ్రామంలో ఆదివారం సంబవించిన అగ్నిప్రమాదంలో ఆరు పూరిండ్లు దగ్ధమయ్యాయి. దీంతో పలు కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. పెరాయిగూడెం గ్రామంలోని ఒక ఇంట్లో వంట చేసే క్రమంలో గ్యాస్ లీక్ అవ్వడంతో మంటలు చెలరేగాయి. మంటలు పూరిండ్లుకు అంటుకుని పక్కన ఇండ్లకు వ్యాప్తి చెందగా .. నాలుగు పూర్తిళ్ళు పూర్తిగా దగ్ధమయ్యాయి. రెండు పూరిళ్ళు పాక్షికంగా అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించగా ... అగ్నిమాపక శకతం వచ్చే లోపు ఇండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. పెరాయిగూడెం గ్రామానికి చెందిన బొర్ర పాండురాజు,



సోందె వెంకట్, సోడి నాగేశ్వరరావు, వాగే లక్ష్మి, వాగే లక్ష్మయ్య, కారం సోమమ్మలకు చెందిన ఇండ్లు దగ్ధమయ్యాయి. ఈ అగ్నిప్రమాదంలో ఇంట్లో ఉన్న సామాగ్రి, వస్తువులు, బట్టలు, కొంత నగదు, ధాన్యం అగ్నికి ఆహుతి అయ్యాయి. బాధిత కుటుంబసభ్యులు కట్టుబట్టలతో బయటకు వచ్చారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.25లక్షల మేరకు ఆస్తినష్టం సంబవించినట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న దుమ్ముగూడెం ఎస్సై వెంకటప్పయ్య, గిర్దావర్ నర్సింహారావు, భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మలు సంఘటన స్థలానికి వెళ్ళారు. బాధిత కుటుంబాలను ఓదార్చి ప్రభుత్వ పరంగా వచ్చే ఆర్థిక సహాయాన్ని త్వరిత గతిన అందేలా చర్యలు చేపడతామని బాధితులకు వారు భరోసా ఇచ్చారు.



# పండగపూట విషాదం

**- ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు, ఒకరు మృతి**

చర్ల : మార్చి 30, ( ప్రభాతవార్త )



చర్ల మండలంలో పండగ పూట విషాదం నెలకొంది.మారుమూల బట్టి గూడెం గ్రామానికి చెందిన మడకం సోమయ్య (24) అనే వ్యక్తి తన వ్యక్తిగత పని మీద చర్లకు వస్తున్న క్రమంలో ఇదే సమయంలో టేకులేరు గ్రామానికి చెందిన బాడిస ప్రసాద్ వెట్టి రమేష్ లు చర్ల నుండి స్వగ్రామాని వెళ్తున్న సమయంలో తాలిపేరు ప్రధాన రహదారిపై ఎదుఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయలయ్యాయి.దీంతో గ్రామస్తులు ముగ్గురిని 108 వాహనంలో వైద్యశాలకు తరలించగా తీవ్రగాయాలైన మడకం సోమయ్య చికిత్స పొందుతూ మృతిచెందాడు.మృతుడి భార్య గంగి సోదరుడు వెంకట్ మృతదేహన్ని చూసి బోరున విలపించారు.ఈ ఘటన గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు.

## సారపాక మసీద్ కమిటీకు ఇఫ్తార్ విందు

**-పాల్గొన్న మాజీ సర్పంచ్ ధరావత్ చందునాయక్**

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం సారపాకలోని మసీద్ రోడ్డు, రాజీవ్‌నగర్‌లోని మసీద్ కమిటీ నిర్వహించిన ఇఫ్తార్ విందులో సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... గ్రామంలోని ముస్లీంలు కులాలకు, మతాలకు అతీతంగా కలిసి మెలిసి గ్రామాభివృద్ధిలో దోహదపడ్డారని అన్నారు. దివంగత నేత ధరావత్ రాజు ఉన్నప్పటి నుంచి ఎంతోమంది ముస్లింలకు ఇండ్ల స్థలాలు ఇచ్చారని, అలాగే రాజీవ్‌నగర్‌లో మసీదుకు కబ్రాస్థాన్‌కు ఎకరాలలో స్థలాలు ఇచ్చి అందరిని ఒక చోట చేర్చి కాలనీలు ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలలో ముస్లీం మైనార్టీలకు చేసిన పనులను గుర్తు చేసుకుని వారందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదె శ్రీనివాసరెడ్డి, ముస్లీం మైనార్టీ నాయకులు అసాద్, అలీ, హుస్సేన్, రఫి, ఖాజా, మైబూఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా ధ్వజస్థంభం ప్రతిష్టాపన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పెదార్లగూడెం గ్రామంలో ఉగాది పర్వదినం పురస్కరించుకుని ఆదివారం ఆదిపరాశక్తి జాతర మహోత్సవం నాడు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెద ఆర్లగూడెం దేవర బాల కొరస తిరుపతిరావు, చిట్టెమ్మ దంపతులు తమ నివాస స్థలములో అమ్మవారికి గుడి నిర్మించి టేకు ధ్వజస్తంభ కార్యక్రమాన్ని వేద పండితులైన రాఘవ శర్మ, అర్చకులు వినోద్ శర్మ దగ్గరుండి ప్రతిష్టాపన పూజ హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పెద్దలు వివిధ గ్రామ భక్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి



కరకగూడెం, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కౌలూరు అటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం కరకగూడెం ఎస్సై రాజేందర్ తన సిబ్బందితో కలిసి గుడుంబా స్థావరాలపై మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో సుమారు 3,000 లీటర్ల గుడుంబా పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో అక్రమంగా గుడుంబా తయారీ జరుగుతోందని అందిన సమాచారం మేరకు ఈ దాడిని నిర్వహించారు. ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ, మండలంలో ఎవరైనా గుడుంబా తయారీ లేదా విక్రయానికి పాల్పడుతున్నట్లు తెలిసిన సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు.అక్రమ మద్యం ఉత్పత్తిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా సహకరించి ఈ తరహా అక్రమ కార్యకలాపాలను నివారించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.



## రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి రజాక్ మియా మృతి

**- నివాళులర్పించిన గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు**

కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కా మేపల్లికి చెందిన రిటైర్డ్ సింగరే ణి ఉద్యోగి,స్థానిక మజీద్ కమి టీ అధ్యక్షులు షేక్ రజాక్ మి యా (65) ఆదివారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా నివాస గృహంలో మృతి చెం దారు.మృతునికి భార్య,ఇరు వురు కుమారులు,ఇరువురు కుమార్తెలు కలరు.కుటుంబ యజమాని మృతితో వారు బోరున విలపించారు.రజాక్ మియా మరణ వార్తను తెలు సుకున్న గ్రామస్తులు,వివిధ రాజకీయ పక్షాల శ్రేణులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి సేవలను కొనియాడటం జరిగింది. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

# ఘనంగా శ్రీ కనకదుర్గమ్మ పొంగళ్ళ జాతర

**-ఉగాది పర్వదినం పురస్కరించుకొని హోమాలు,ప్రత్యేక పూజలు**

**-నేడే అమ్మవారి పునః నూతన ద్వజస్థంభం ప్రతిష్ట**

**-పూనకాలతో తన్మయత్వం చేసిన భక్తజనం**

సారపాక, ప్రభాతవార్త :





బూర్గంపాడు మండలం సారపాక గాంధీ నగర్ లో కొలువైన శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి పంచమ పొంగళ్ళ జాతర మహోత్సవం నయనానందకరంగా సాగాయి. ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వవసునామ సంవత్సరం చైత్ర పాడ్యమి ఉదయం 4 గంటలకు అమ్మవారి మేలుకొలుపు సేవ మొదలు కొని ఉ.6 గంటలకు ప్రాతఃకాల మండప పూజ, సా.4 గంటలకు యజమానులతో శ్రీ చండీయాగం, సాయంత్రం 6 గంటలకు అర్చకుడు వెల్ది మోహనశర్మచే పంచాంగ శ్రవణం, అనంతరం ధాన్య పుష్ప శయ్యాధివాసం, నీరాజన మంత్ర పుష్పం ,చతుర్వేద స్వస్తితో పాటుతో పాటు పోతురాజు స్వామికి అభిషేకం,మూలమంత్ర జపం,అధివాస హోమాలు, యజమానులతో సంతాన పాశుపత రుద్ర హోమాలు,పంచగవ్య పంచామ్రుత ధివాసం, నీరాజన మంత్ర పుష్పం తీర్ధ ప్రసాద వితరణ చేపట్టారు.

**-నేడే అమ్మవారి పునః నూతన ద్వజ స్థంభ ప్రతిష్ట**

శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం ఎదురుగా పునః నూతన ద్వజ స్థంభం ఏర్పాటు చేయనున్నారు. గత మూడు రోజులు గా జరిగిన ఈ జాతర మహోత్సవంలో నేడు జరగబోయే ద్వజస్థంభం మహోత్సవం కు ఉద్యోగ రిత్యా వేరే ప్రాంతాల్లో ఉంటున్న గాంధీనగర్ వాసులందరూ పాల్గొననున్నారు. అలాగే ప్రతీ ఇంట్లో ఆడపడుచులకు ఆయా ఇంటి సోదరులు నూతన పట్టవస్త్రాలు అందించనున్నారు.అర్చకుడు వెల్ది మోహన్ శర్మ పర్యవేక్షణలో హైదరాబాద్ వాస్తవ్యులు పిశుపాటి శివకుమార్ శర్మ, కొత్తగూడెం వాస్తవ్యులు కటకం హరి ప్రవీణ్ శర్మ, శిష్యబృందం ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ పుణ్యాహవచనం, కళాహోమాలు, గర్తన్యాసం ,రత్నన్యాసం, ధాతున్యాసం, బిజన్యాసం,ఉ.9.26 ని అమ్మవారి యంత్ర ధ్వజ ప్రతిష్ట ఉంటుందని,కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి క్రుపాకటాక్షలు పొందాలని ఆలయ అర్చకులు వెల్ది శివసాయి కుమార్ శర్మ ప్రభాతవార్త ద్వారా భక్తులకు తెలియజేశారు.

# సివీకే రావు ఆశయాలను కొనసాగిద్దాం

**-ఉగాది సందర్భంగా పలువురికి ఘన సన్మానం సమావేశంలో వక్తలు**

చర్ల మార్చి 30,(ప్రభాతవార్త ):



గ్రామీన ప్రాంత అభివృద్ధితో పాటు నాటకరంగాన్ని ఉమ్మడి రాష్ట్రాలైన తెలంగాణా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా చర్లకు మంచి గుర్తింపు తీసుకు వచ్చి ఈ ప్రాంతానికి ఎనలేని సేవ చేసారని అటువంటి మన సివీకే రావు మనముందు లేకపొవడం ఎంతో భాదకరమైన విషయం అని ఆనాటి కాంగ్రేస్ ప్రభుత్వ పెద్దలతో ఉన్న పరిచయాలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం, కళాకారులకు పుట్టినిల్లు లాంటి ఈ ప్రాంతంలో కళలు అనే విత్తనాన్ని నాటి కళలను మహావృక్షంలా చేసిన మహానీయుడు చింతలచెరువు వెంకట కృష్ణారావు ( సి.వి.కె ) అని పలువురు వక్తలు కొనియాడారు.శ్రీ విశ్వావసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని రైస్ పేట శైలజ విహార్ లో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు చింతలచెరువు వెంకటాద్రి మనువడు హైకోర్టు న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ స్టాండింగ్ కౌన్సిలర్ సివి సతీష్ కుమార్, ఆయన సోదరుడు, ప్రముఖ కళాకారులు సివి రమణ ఆధ్వర్యంలో తమ తండ్రి సివికే రావు జీవించిన కాలంలో ప్రతి సంవత్సరం ఉగాది వేడుకలను నిర్వహించి,పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించేవారు.ఆయన మరణాంతరం ఆయన కుమారులు కొనసాగింపుగా ఆదివారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణపురం సొసైటీ మాజీ అధ్యక్షులు, సివికే రావు సమకాలీకులు దాట్ల వీరభద్రరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అనేకమంది ప్రముఖులు పాల్గొని సివికే రావు, ఆయన తనయులు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు చింతలచెరువు వెంకటాద్రి కుమారుడు సివికే రావు ప్రతీ సంవత్సరం ఉగాది వేడుకలను నిర్వహించి,అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేసేవారని,భద్రాచలం డివిజన్ లోని ఏజెన్సీ ప్రాంతంలో ప్రజల,రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తనకున్న ప్రభుత్వ పెద్దల పరిచయాలతో ప్రభుత్వంలోని మంత్రుల ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలన ఈ ప్రాంతంలో చేయించిన ఘనత సివికే కి దక్కుతుందని అన్నారు.వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న హైకోర్టు న్యాయవాది సతీష్ కుమార్ సైతం గిరిజన గ్రామాలలో ప్రతీ పండుగ సందర్భంలో పేద ప్రజలకు బట్టలు నిత్యావసర సరుకులు అందజేసి ప్రజల మన్నలను పొందుతున్నారని కొనియాడారు.అదే కాక కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు చింతలచెరువు వెంకటాద్రి,ఆయన కుమారుడు సివికే రావు ఆశయ సాధన కోసం నిరంతరం తపిస్తున్న హైకోర్టు న్యాయవాది సతీష్ కుమార్ సతీష్ కుమార్ కు మనమంతా అండదండగా ఉందామని అన్నారు.అనంతరం ఉగాది వేడుకలను పురస్కరించుకొని సివి రమణ, సివి సతీష్ కుమార్ కుటుంబ సభ్యులు దాట్ల వీరభద్ర రాజు, భూపతి రాజు శ్రీరామరాజు, ఎడెల్లి చంద్రం,తడికల లాలయ్య, బండారు రామకృష్ణ, జర్నలిస్టు రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తున్న సీనియర్ పాత్రికేయులు దొడ్డ ప్రభుదాస్, చిట్టిమల్ల శేషగిరి, కోనూరు రుద్రకుమార్ తోటమల్ల రమణ మూర్తి, గడ్డం మణికుమార్, వర్మ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్,ఎర్రంకి ఉదయ ప్రభాకర్, చీమలమర్రి మురళీకృష్ణ,మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు, శేషెట్టి సాంబయ్య, కొసరాజు రాజా, చీమకుర్తి వీరభద్రం, ఇందుల రమేష్, ఇందుల బుచ్చిబాబు, ఎస్కే షాజహాన్, చీమకుర్తి సాయి చరణ్, కిషోర్, ఎడెల్లి గణపతి, తోటమల్ల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలో జామ మసీదులో శనివారం రాత్రి 7 గంటలకు ముస్లింలకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అన్నె సత్యనారాయణమూర్తి ( సత్యాలు), కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు), భద్రాచలం డివిజన్ సేవాదళ్ అధ్యక్షులు ఎలుక వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల నాయకులు కుంజా శ్రీనివాసరావు, పోడియం సుబ్బారావు, మోతుకురి శ్రీకాంత్,ఎస్కే ఖాదర్,బొల్లి శేఖర్, జెట్టి రామకృష్ణ, లంక శివ, గడ్డం బాలాజీ, అల్లాడి వెంకటేష్, వందవాసు రామ వర ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.




# పర్ణశాలలో ఘనంగా ప్రారంభమైన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల దేవస్థానంలో నందు విశ్వావసు నామ సంవత్సర ప్రారంభం సందర్భంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం శ్రీరామనవమి బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ తరుణంలో శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తులకు విశేష తిరుమంజనం, అభిషేకం కార్యక్రమాలను ఆలయ అర్చక స్వాములు అత్యంత వైభవంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం, రిత్విక్వరణం, రక్షాబంధనం కార్యక్రమాలను ఆలయ ప్రాంగణంలో భక్తుల సమక్షంలో నిర్వహించారు. యాగశాల నందు ప్రత్యేక హోమం నిర్వహించి, సాయంత్రం పవిత్ర గోదావరి నది నుండి తీర్థ బిందె ద్వారా పవిత్ర జలాలను తీసుకొని వచ్చి శ్రీరామనవమి బ్రహ్మాత్సవాలకు అంకురారోపణ గావించారు. ఉగాది సందర్భముగా పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. తదుపరి స్వామివారికి ఘనంగా తిరువీధి సేవగా పుర వీధులలో తీసుకొని వెళ్లి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. విశేష ప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రతాపం, భార్గవాచార్యులు, కారంపూడి కిరణ్ కుమార్ ఆచార్యులు, నలదీగ నరసింహచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, భరద్వాజ చార్యులు, రాజగోపాల్ ఆచార్యులు పాల్గొన్నారు.



# ఎస్పీఎఫ్ వాలీబాల్ టోర్నమెంట్‌లో ద్వితీయస్థానంలో గెలుపొందిన భద్రాద్రి దేవస్థానం టీం

**-అభినందించిన దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ బలగాల ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న ఎస్పీఎఫ్ పోలీసులకు డీఎస్పీ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను పాల్వంచలోని కేటీపీఎస్ఆవరణంలో గల వర్కర్స్ రీక్రియేషన్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ పోటీలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 10 టీంలు పాల్గొనగా భద్రాద్రి దేవస్థానం టీం ద్వితీయ స్థానంలో గెలుపొందింది. ఈ సందర్భంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి టోర్నమెంట్‌లో పాల్గొని గెలుపొందిన వారిని అభినందించారు. దేవస్థానంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడంతో పాటు క్రీడల్లో సైతం పాల్గొని గెలుపొంది దేవస్థానంకు మంచి పేరు తీసుకురావడం హర్షణీయమని కొనియాడారు.

# మండలంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పర్యటన

## - పలువురు బాధితులకు పరామర్శ

## - క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం

జూలూరుపాడు ప్రభాతవార్త:



జూలూరుపాడు మండలంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రామ్ దాస్ నాయక్ పర్యటించారు ముందుగా ఇటీవల బేతాళపాడు పెద్ద వాగుపై ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు బాధితులకు అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించారు అనంతరం బేతాళపాడు లో ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు బాధితులకు



ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు టాటా ట్రాలీ బోల్తా పడిన పెద్ద వాగు ప్రాంతాన్ని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద సంఘటన విషయం తనకు బాధ కలిగించిందని బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని అందుకు తాను కృషి చేస్తానన్నారు జూలూరుపాడు కు చెందిన మాదినేని హైమావతి కాలికి గాయంతో అనారోగ్యానికి గురవడంతో ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు జూలూరుపాడు లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ బహుమతులను విజేతలకు ఆయన అందజేశారు కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ నాయకులు రోకటి సురేష్ దొండపాటి శ్రీనివాసరావు దుద్దుకూరు మధుసూదన్ రావు వేల్పుల నరసింహారావు నున్న కృష్ణయ్య కిరణ్ కుమార్ లచ్చు నాయక్, పుష్పాల నరసింహారావు హరినాయక్ కొలిపాక వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 30 ప్రభాతవార్త:



రంజాన్ పండుగ ముస్లీం మతస్థులకు అతిపెద్ద పండుగ.నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని ఆయన గుర్తు చేశారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తుందని కలెక్టర్ అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

# భజన మందిరంలో పంచాంగ శ్రవణం

కొత్తగూడెం టౌన్, మార్చి 30 ప్రభాతవార్త:



జిల్లా కేంద్రమైన కొత్తగూడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ పాండురంగ భజన మందిరం లో ఆదివారం శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామి వర్లకు అభిషేకములు సహస్రనామార్చన పూజ కార్యక్రమాలు అతివైభవ పేతంగా జరిగినవి. సాయంకాలం 5 గంటలకు పంచాంగ శ్రవణం ఆలయ అర్చకులచే నిర్వహించడం జరిగినది.

# ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

## - పంచాంగ శ్రవణం వినిపించిన మధు కుమార్ శర్మ

జూలూరుపాడు ప్రభాతవార్త:



ఉగాది పర్వదిన వేడుకలను ఆదివారం మండలాల్లోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు ఏకోజామునుండే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక షిరిడి సాయిబాబా మందిరంలో బాబా వారికి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంచర్ల హరీష్ పట్టు వస్త్రాలను అందజేశారు కాకర్లలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయం పడమటి నరసాపురం సీతారామ ఆలయం పాపకొల్లు శివాలయంలో గుండెపుడి ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం పాపకొల్లు శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ పూజారి మధు కుమార్ శర్మ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు.

# పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

## - పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు



జూలూరుపాడు ప్రభాతవార్త:

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి తీరనిలోటని జూలూరుపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ విచారం వ్యక్తం చేసింది. పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో... ఇటీవల రాజమండ్రిలో అనుమానాస్పదంగా మరణించిన క్రైస్తవ బోధకుడు బహుముఖ ప్రజ్ఞాశాలి భారత క్రైస్తవుల గొంతుక అయిన పాస్టర్.పగడాల ప్రవీణ్ మృతికి సంతాపాన్ని తెలియ జేస్తూ ఆదివారం శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో క్రైస్తవ బోధకులు, ఆయా సంఘాల విశ్వాసులు పాస్టర్.ప్రవీణ్ పగడాల కు ఘన నివాళులర్పించారు.ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్.కబీర్ దాస్ మాట్లాడుతూ క్రైస్తవ సమాజం ఒక మంచి నాయకుని కోల్పోయిందని ఆయన మృతి క్రైస్తవ లోకాన్ని కలిసివేసిందని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సంతాపం తెలియ చేశారు వారి మరణం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అని సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను బయటికి తీయాలని కోరారు. రాజ్యాంగంలో ఉన్న మత హక్కు ద్వారా కల్పించిన స్వేచ్ఛను కాపాడవలసిన బాధ్యత అటు కేంద్ర ప్రభుత్వం పై, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల పై ఉందని, ప్రభుత్వాలు అన్ని మతాలను సమానంగా గౌరవించి, పరమత సహనం పాటించాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ కమిటీ కార్యదర్శి యస్.శుభాకర్ మండల పాస్టర్స్ పి.మహేష్ విక్టర్, బి.బిచ్చు నాయక్, వి. ఎలీషా, వి. నతానియేల్ రాజ్, పి.నిరీక్షన్ కుమార్, ఎబినేజర్, పాల్సన్ విశ్వాసరావు, జి.ఇస్సాక్, శ్రీకాంత్, కిరణ్, పౌల్, మహేష్, సత్యవర్ధన్, జాన్ తదితరులు మరియు ఆయా సంఘాల విశ్వాసులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా స్తోత్ర నిధి పుస్తకావిష్కరణ



కొత్తగూడెం టౌన్, మార్చ్ 30 ప్రభాతవార్త:

హనుమత్ సేవా సమితి కొత్తగూడెం ఆధ్వర్యంలో శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం శ్రీ హనుమాన్ చాలిసా స్తోత్ర నిధి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు సింగరేణి జిఎం మల్లెల వెంకట సుబ్బారావు శర్మ చేతుల మీదుగా కొత్తగూడెం నక్షత్రంలో ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్, మెట్లపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

కొత్తగూడెం టౌన్, మార్చి 30 ప్రభాతవార్త:



ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ పండగ సందర్భంగా గౌస్ తబసూంల కూతురు అయినీ మన్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నివసిస్తున్నా మధురబస్తీ, రైటర్బస్తీ లోని నిరుపేద కుటుంబానికి 25కేజి రైస్ బ్యాగ్, నిత్యావసర సరుకులు అందించారు. వారికి, వారి కుటుంబ సభ్యులకు వారు తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# పేద ముస్లిం కుటుంబాలను సంతోషంగా ఉంచేందుకే తోఫా పంపిణి

**- పేదల ఆకలిని గుర్తిస్తున్న టిఎన్ఆర్ ట్రస్టు, ఖాజీమ్ అలి అభినందనీయులు**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా**



పాల్వంచ టౌన్, మార్చి 30 ప్రభాతవార్త:

రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ తోఫాను అందిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. పట్టణ పరిధిలోని 200 పేద ముస్లీంలను గుర్తించి వారికి పండుగకు అవసరమయ్యే తోఫాను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ.... పేదల ఆకలిని గుర్తించి టీఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ తాండ్ర వెంకటేశ్వర్రావు, ఆయన స్నేహితులు ఖాజీమ్ అలిలు తోఫా పంపిణికి తమ సహకారాన్ని అందించారని తెలిపారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి ఒక్కరు కులమతాలకతీతంగా అన్ని పండుగలను జరుపుకొని ఆదర్శంగా నిలవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తోఫాలతో సరిపెట్టుకోకుండా ముస్లీం పేద కుటుంబాలకు అన్ని విధాలా ఆదుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు నిరుద్యోగ యువతకు శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బంగడుపుకునేందుకు కుట్ర చేస్తున్నారని, ఈ కుట్రలను ప్రజలు గమనించి వారి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, ప్రజాసంఘాల నాయకులు బండి నాగేశ్వరావు, ఎండి అస్లాం, యూసుఫ్, అన్నారు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, ఎండి గౌస్, బీవీ సత్యనారాయణ, వైఎస్ గిరి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీ దేవి వసంత నవరాత్రి మహోత్సవాలు

**- పూజల్లో పాల్గొన్న కొత్వాల**

పాల్వంచ టౌన్, మార్చి 30 ప్రభాతవార్త:



పాల్వంచ మండలం పరిధి కేశవాపురంజగన్నాధపురం గ్రామంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మ గుడి) లో శ్రీదేవి వసంత నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో పాటు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు పాల్గొని పూజలు చేశారు. గణపతి పూజ, కలశ స్థాపన, రక్షాబంధన, దీక్షా వస్త్రధారణ, గోపూజ, మండపారాధన, వంటి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూజలు చేశారు ఈ సందర్భంగా కొత్వాలను అధికారులు, పూజారులు సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆర్టిఏ మెంబర్ బాధర్ల జోషి, నాయకులు బాలినేని నాగేశ్వరరావు, గంధం నరసింహారావు, కొండం పుల్లయ్య, బాదర్ల నాగేశ్వరరావు, అజ్మీర రమేష్, బానోతు బాలాజీ, చింత నాగరాజు, బండి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవముగా శ్రీదేవి వసంత నవరాత్రోత్సవములు ప్రారంభం

పాల్వంచ రూరల్, మార్చి 30 ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో వైభవముగా శ్రీదేవి వసంత నవరాత్రోత్సవములు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం మంగళ వాయిద్యములతో దేవాలయం చుట్టూ మామిడి తోరణాలు అనంతరం శ్రీ అమ్మవారి "వసంత నవరాత్రోత్సవములు" కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ముందుగా దేవస్థాన సాంప్రదాయం ప్రకారం మంగళవాయిద్యములతో, వేద మంత్రాలతో దేవస్థాన అర్చకులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన తదువరి వారి కుటుంబసభ్యులతో పాటు దేవాలయం చుట్టూ ప్రదక్షణ చేశారు. దేవాలయంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కలశస్థాపన పూజలు నిర్వహించబడినవి. ఆ తర్వాత గణపతిపూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాసన, ఋత్విక్కరణ, దీక్షా వస్త్రధారణ, అఖండదీపారాధన, మంటపారాధనలు, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, హోమములు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఋత్వికులకు, అర్చకులకు దీక్షావస్త్రాలు అందచేసినారు. శాననసభ్యులు వెంట రాష్ట్ర మార్కెఫేడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, సాబీరాపాషా, ముత్యాల విశ్వనాథం, ఇతర నాయకులున్నారు.





## పలు దేవాలయాల్లో ఉగాది పూజలు

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్ , మార్చి 30 ప్రభాతవార్త:



తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన సందర్భంగా పాల్వంచ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో, పాత పాల్వంచ లోని అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... నూతన సంవత్సరం శ్రీ విశ్వావసు నామ సంవత్సరములో ప్రజలందరూ సుఖ శాంతులతో, సంతోషాలతో జీవించాలని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండి రైతులు ఆనందంగా ఉండాలని అన్నారు. తెలుగు వారి సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ప్రజల జీవితాల్లో శ్రేయస్సు రావాలని కొత్వాల దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, శ్యామల గోపాలన్ ట్రస్ట్ చైర్మన్ సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పూజారులు సింహాద్రి, ఆనందకుమారాచార్యులు, బృందావనం నరసింహమూర్తి, కిలారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- చంద్రుగొండ మండల పాస్టర్స్ వెల్ఫేర్స్ అసోసియేషన్ డిమాండ్**

**- చంద్రుగొండలో పాస్టర్లు శాంతియుత నిరసన**

చంద్రుగొండ ప్రభాతవార్త :




పాస్టర్ ప్రవీణ్ పగడాల ది సాధారణ మరణం కాదని ఇది ముమ్మాటికీ హత్యేనని ఈ హత్యకు పాల్పడిన నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని చంద్రుగొండ ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం చంద్రగొండ ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఇందిరా గాంధి సెంటర్ వరకు ఫాస్టర్స్ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇటీవల కాలంలో క్రైస్తవులపై కొంతమంది దుండగులు అమానుషంగా దాడులు చేస్తున్నారని ఇది తెలుగు రాష్ట్రాల్లో మరింతగా పెరిగిపోయిందన్నారు. అందులో భాగంగానే ఈనెల 25వ తేదీన రాజమండ్రిలో పాస్టర్ ప్రవీణ్ పగడాల ను కొంతమంది దుండగులు హత్య చేసి దానిని యాక్సిడెంట్ రూపంలో చిత్రీకరిస్తున్నారని. ఇది ముమ్మాటికి హత్యేనన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఇలాంటి దుండగులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి ఇతర మతస్తులపై ఎవరు దాడులు చేయకుండా భయపడే విధంగా చర్యలు ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పాస్టర్ కే ఏసురత్నం, ప్రధాన కార్యదర్శి ఎస్ లాజరస్, ట్రెజరర్ కె జడ్సన్, రివెండర్ ఆంట్రూస్, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తు కోసం వన్ నేషన్ వన్ ఎలక్షన్

**- ఇచ్చిన హామీల అమలులో తెలంగాణ ప్రభుత్వం విఫలం**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు**

మధిర మార్చి 29 ప్రభాతవార్త :

దేశ భవిష్యత్తు భావితరాల సంక్షేమం ఆర్థిక పొదుపు అంశాల ప్రాతిపదికన దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆవశ్యకమని బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. దేశవ్యాప్తంగా ఏకకాలిక ఎన్నికల సంస్కరణల అమలు అవగాహన కార్యక్రమాలలో భాగంగా శనివారం మధిర బీజేపీ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్ అధ్యక్షన జరిగిన మధిర మండల, టౌన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి పాల్గొన్నారు. ప్రజల సంపద దుర్వినియోగం కాకుండ, అధికారుల సమయం వృధాకాకుండ దేశ ఆర్థికంగా బలపడటం, పరిపాలన పై దృష్టి వంటి అంశాలను ప్రాతిపదికగా తీసుకొని భావితరాల భవిష్యత్ కోసం నిర్మాణాత్మక కార్యావరణ వన్ నేషన్ వన్ ఎలక్షన్ అన్నారు. . ప్రధాని నరేంద్ర మోడీ



దేశ అభివృద్ధి ధ్యేయం గా పని చేస్తున్నారని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చటం లో వైఫల్యం చెందింది అని అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులను నాయకులు శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, మండల అధ్యక్షులు గుండా చంద్రశేఖర్ రెడ్డి, పాపట్ల రమేష్,గడ్డం శ్రీహరి,జి వేణు, చిట్యాల శేషు, మాధవ సాయి, మాదిరాజు సాయి తదితరులు పాల్గొన్నారు.




## భద్రాద్రి రామయ్య సేవలో బెల్లయ్య నాయక్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోపరేటివ్, ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ కుటుంబ సమేతంగా కలిసి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.ఆదివారం తెలంగాణ ట్రైకార్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్ తో కలిసి స్వామి వారి దర్శనానికి వచ్చిన బృందానికి దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా, అర్చక స్వాములు మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద పూజలు నిర్వహించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీతాయారు అమ్మ వారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి పట్టు వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ భాస్కర్, ఏవో సున్నం రాంబాబు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



ఏజెన్సీ ఏరియాలోని ఆదివాసి గిరిజన కుటుంబాలకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న వివిధ కార్యాలయాల్లో మరియు ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న ముస్లిం అధికారులకు, సిబ్బందికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం తన చాంబర్ నుండి సోమవారం జరుపుకునే రంజాన్ పండుగ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన తెలుపుతూ, ముస్లిం కుటుంబాలు ధనిక, బీద అని తేడా లేకుండా రంజాన్ పండుగ సందర్భంగా నెల రోజులు పాటు కఠినమైన ఉపవాసాలతో ఉండి ఆచరించే పిత్రా, జకార్త్ వంటి నియమాలు పేదవాడి ఆకలిని శ్రమను గుర్తు చేసేవని, తన సంపాదనలో కొంత భాగాన్ని పేదల ఆకలి తీర్చేందుకు కేటాయించడం ఎంతో గొప్ప విషయమని,మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రపంచ మానవాళికి సుచరణీయమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించి శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలని తెలిపారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

బూర్గంపహాడ్, మార్చి 31,ప్రభాతవార్త:



విశ్వ వసు నామ సంవత్సరం ఉగాది వేడుకలు మండలంలో పలు ఆలయాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. రాశి ఫలాలు ఆధారంగా భవిష్యత్తు ను చదివి వినిపించారు. పలు గ్రామాల్లో మామిడి తోరణాలతో ప్రతి ఇంటిని అలంకరించుకున్నారు. మహిళలు షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి తయారు చేసి పలువురికి అందించారు.

## రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన స్వాగతం

భద్రాచలం ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ భద్రాచలం పర్యటన సందర్భంగా శనివారం రాత్రి హౌసింగ్ గెస్ట్ హౌస్ లో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ స్వాగతం పలికారు. ఐటీడీఏ పరిధిలోని ఆదివాసి గిరిజన గ్రామాలలో ట్రైకార్ ద్వారా లబ్ధి పొందిన గిరిజన కుటుంబాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ట్రాకర్ జీఎం శంకర్రావు, ట్రైకర్ మిషన్ మేనేజర్ లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకలు

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ వెంకటరావు ఆయన సతీమణి ప్రవీణ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, నాయకులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. భద్రాచలం నియోజవర్గ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర పాలన ఇటువంటి ఆటుపోట్లు లేకుండా సుజావుగా సాగాలని, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి పరుగులు పెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు మహిళలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రావులపల్లి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ, లంబాడి కాలనీ మధ్య గల ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఉగాది సందర్భంగా జరుగుతున్న జాతరలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు అయినాల రామకృష్ణ, కొలిపాక శివ, ఆలయ కమిటీ సభ్యులు గోసుల వెంకట శ్రీనివాస్,గొల్ల గణేష్ భాసిపోయిన నాగరాజు,గొల్ల అశోక్, రామకృష్ణ,జాగు సాయిరాం, తదితరులు ఉన్నారు.



# సా(రా)జ్యం

**-సంసారాలు బుగ్గి..**
**- గ్రామాల్లో నాటుసారా ఏరులై పారుతోంది**
**-విచ్చలవిడిగా సారా తయారీ, అమ్మకాలు**
**- పట్టించుకోని సంబంధిత అధికారులు**




కరకగూడెం,ప్రభాతవార్త:

గ్రామాల్లో నాటుసారా ఏరులై పారుతోంది. గ్రామాల్లో బెల్టుషాపులలో అధిక ధరలను తట్టుకోలేక మద్యం ప్రియులు సారా వైపు చూస్తున్నారు. దీనిని అదునుగా చూసుకుని సారా వ్యాపారులు జోరుగా సారా తయారు, అమ్మకాలు సాగిస్తున్నారు. మండలంలో 16 పంచాయతీలు ఉండగా సుమారు కొన్ని గ్రామాలు ఉన్నాయి. పలు గ్రామాల్లో సారా తయారీ కుటీర పరిశ్రమగా మారింది. సారా తయారీ దారులు సారా తయారీలో బెల్లం ఊటతో పాటు అమ్మోనియా వంటి పలు రసాయన పదార్థాలు కలపడంతో కల్తీ సారా తయారు కావడంతో తాగే వారి ఆరోగ్యం దెబ్బ తింటుంది. ఈ విషయం తెలిసినా అలవాటును వదులుకోలేనివారు సారాకు బానిసై ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుంటున్నారు. మండలంలోని గ్రామాల్లో నాటుసారా తయారీదారులు పోలీస్, ఎక్సైజ్ అధికారుల కళ్లుగప్పి సారాను ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో సారా తయారీ ఎక్కువగా జరుగుతోంది. ఆయా గ్రామాల్లో కాలువ గట్లు, మామిడి, తోటల్లో భారీ స్థాయిలో సారా బట్టీలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ప్రతిరోజూ వేల లీటర్ల సారా తయారవుతోంది. వీరికి మండల కేంద్రానికి , తదితర గ్రామాలకు చెందిన సారా బెల్లం వ్యాపారులు సారాను సరఫరా చేస్తున్నారు. గతంలో అర్ధరాత్రి సమయాల్లో సారాను తయారు చేసేవారు. సారా బెల్లం వ్యాపారులు నేరుగా బట్టీలకు సారా బెల్లాన్ని సరఫరా చేస్తుండడంతో పగటి పూటే ఈ సారా తయారీ జరుగుతోంది.



- విచ్చలవిడిగా సారా అమ్మకాలు

మండలంలోని, తదితర గ్రామాల్లో సారా అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. పగలు రాత్రి అనే తేడా లేకుండా సారా అమ్మకాలు సాగుతుండడంతో చిన్నా, పెద్దా తేడా లేకుండా సారాకు బానిసలవుతున్నారు. కల్తీ సారా తాగడం వలన కొన్నేళ్ల క్రితం దేవరనగరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృత్యువాత పడగా, ఇటీవల ఎంతో మంది వ్యక్తులు తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. అలాగే అనేక మంది ఆస్పత్రి పాలయ్యారు. గతంలో పోలీసులు పలు గ్రామాల్లో సారా అమ్మకాలు సాగిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. అయినా ఇంకా అనేక గ్రామాల్లో సారా అమ్మకాలు సాగుతున్నాయి. దీనిపై ఎక్సైజ్‌శాఖ అధికారులు స్పందించి మండలంలో సారా తయారీ, అమ్మకాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

# పార్ట్ టైం స్వీపర్ల బతుకులు బాగుపడేదెన్నడో!?

**-వేతనాల పెంపు కోసం సంవత్సరాలు నిరీక్షణ**

కారేపల్లి, మార్చి 30, ప్రభాతవార్త :

వారంతా ఎప్పుడో మూడున్నర దశాబ్దాల క్రితం పార్ట్ టైం స్వీపర్లుగా ఉద్యోగంలో చేరారు. అప్పుడు వారి జీతం నెలకు కేవలం 75 రూపాయలు మాత్రమే. దశాబ్దాలు గడిచినా వారికి నేటికీ రెగ్యులర్ స్కేల్ మంజూరు చేయలేదు. పాలకులు అప్పుడో వంద, ఇప్పుడో యాభై రూపాయలు జీతం పెంచారే తప్ప, వారిపై కనికరం చూపలేదు. సర్వీసును క్రమబద్ధీకరించలేదు. ఇంత అన్యాయం జరుగుతున్నా ఉమ్మడి రాష్ట్రంలో స్వీపర్ల సమస్యను పరిష్కరించాలని సంఘాలు ఉద్యమించలేదు. ప్రభుత్వంపై ఒత్తిడి చేయలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే, స్వీపర్ల పక్షాన నిలబడి గట్టిగా కొట్లాడిన నాథుడే లేడు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక మంది రాజకీయ నేతలు వెట్టిచాకిరి నుంచి విముక్తి చేసి, పార్ట్ టైం స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరు చేస్తామని నమ్మకంగా చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతే, కాంట్రాక్టు, పార్ట్ టైం ఉద్యోగులు ఉండరని, అందరినీ రెగ్యులరైజ్ చేస్తామని అనేక బహిరంగ సభల్లో చెప్పారు. స్పష్టమైన హామీలు ఇచ్చారు. దాంతో స్వరాష్ట్రం ఏర్పాటైతే తమ బతుకులు బాగుపడతాయని స్వీపర్లు గంపెడాశలు పెట్టుకొని, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. చిరుద్యోగులైనప్పటికీ సకల జనుల సమ్మె చేశారు. కానీ, ఈ తొమ్మిదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం స్వీపర్లను పట్టించుకోకపోవడంతో వారి ఆశలన్నీ వమ్ము అయ్యాయి. ఖమ్మం జిల్లాలో 43 మంది స్లీపర్లు ఉండగా సింగరేణి మండలం లో ముగ్గురు సంవత్సరాల తరబడి పనిచేస్తున్నారు జీతాల పెరుగుదల ఉంటుందనే ఆశతో పనిచేస్తున్న స్వీపర్లు పదవీ విరమణ వచ్చేంతవరకు కొనసాగుతున్న రెగ్యులర్ స్కేల్ మంజూరు చేయకపోవడం దురదృష్టకరం తమను ఆదుకోవాలని స్వీపర్లు చేస్తున్న విన్నపాలు అరణ్యరోదనగానే మిగిలిపోతున్నాయి. ఆర్థిక సమస్యలు వెంటాడి వేధిస్తున్నా, కుటుంబాలు అతలాకుతలం అవుతున్నా ఉద్యోగంలో కొనసాగుతున్న రాష్ట్రంలోని పార్ట్ టైం స్వీపర్ల (కాంటింజెంట్ ఉద్యోగుల) దీన స్థితి ఇది.

**-రోజుకి రూ. 173 జీతమా?**

1979 నుంచి 1989 వరకు పాఠశాలల అవసరాల దృష్ట్యా స్వీపర్ పోస్టులు మంజూరు చేసి భర్తీ చేశారు. అలా నియామకమైన వారిలో మెజారిటీ స్వీపర్లు ఇప్పటికే రిటైరయ్యారు. కొందరు సర్వీస్ లో ఉండగానే చనిపోయారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు మూడు వేల మంది వరకు పార్ట్ టైం స్వీపర్లు (పీటీఎస్) జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్నారు. 1979 లో వీరికి నిర్దేశించిన జీతం నెలకు 75 రూపాయలే. నియామకమైన పదేళ్లకు 1989లో జీతం 150 రూపాయలు చేశారు. ఆ తర్వాత 1991 లో రూ.350, 1994లో రూ. 500, 2003లో రూ.780, 2006లో రూ.1,071 , జులై 2008 లో రూ. 1,298 కి పెంచారు. డిసెంబర్ 2010 లో రూ.1623 కి, సెప్టెంబర్ 2019 నుంచి రూ.4000 కి పెంచి, 15 జూన్, 2021 నుంచి నెలకు 5200 రూపాయలు చెల్లిస్తున్నారు. రెగ్యులర్ ఆఫీస్ సబార్డినేట్స్ (అటెండర్లు)కు ఏ మాత్రం తీసిపోకుండా విధులు నిర్వహించే స్వీపర్లకు చెల్లించే వేతనం రోజుకు 173 రూపాయల 33 పైసలు. నైపుణ్యం లేని దినసరి కూలీలు సైతం రాష్ట్రంలో రోజుకు రూ.600 నుంచి రూ. 1000 పొందుతున్న ఈ రోజుల్లో పార్ట్ టైం స్వీపర్లకు ప్రభుత్వం ఇస్తున్న వేతనం ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కనీస వేతనాల చట్టం ప్రకారం చూసినా స్వీపర్లకు ఎంతో అన్యాయం జరుగుతోంది.

**-వర్క్ ఫుల్, సౌకర్యాలు నిల్!**

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉండే ఏ సౌకర్యమూ స్వీపర్లకు లేదు. సెలవులు లేవు. అత్యవసర పరిస్థితి ఉండి లీవ్ పెడితే, ఆ మేరకు వేతనంలో కోతే! మెడికల్ రీయింబర్సుమెంట్ స్కీం, నగదు రహిత వైద్యానికి అర్హులు కారు. పీఆర్సీలు ఉండవు. కరవు భత్యం, అలవెన్సుల ఊసే లేదు. పండుగ అప్పులేనే లేదు. దురదృష్టవశాత్తు స్వీపర్ చనిపోతే, ఆ కుటుంబం రోడ్డున పడాల్సిందే. జీవిత భాగస్వామి, పిల్లలకు పెన్షన్ రాదు. కారుణ్య నియామక పథకం వర్తించదు. తనపై ఆధారపడిన కుటుంబసభ్యులకు ఉద్యోగం ఇవ్వరు. రిటైరైతే పెన్షనరి బెనిఫిట్స్ వర్తించవు. అసలు ప్రభుత్వం దృష్టిలో స్వీపర్లు ఎలాంటి హక్కులు లేని ఇచ్చింది పుచ్చుకునే నెల జీతగాళ్ళు మాత్రమే. ఏవిధమైన సౌకర్యాలు లేకపోయినా, అనేక ఇబ్బందులు ఉన్నా భవిష్యత్తులో తమకు రెగ్యులర్ స్కేలు వస్తుందనే ఒకేఒక ఆశతో మాత్రమే వారు పనిచేస్తున్నారు. పంటి బిగువున బాధలను భరిస్తూ ఉద్యోగంలో కొనసాగుతున్నారు.

**-రెగ్యులర్ స్కేల్ ఇచ్చేదెన్నడో!?**

25 నవంబర్, 1993 నాటికి 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరు చేసి, అటెండర్లుగా నియమించాలని 22 ఫిబ్రవరి, 1994 న ఉమ్మడి రాష్ట్రంలో 212 జీవో జారీ అయింది. ఈ జీవో ప్రకారం రెగ్యులర్ స్కేల్ పొందడానికి అర్హత కల్గిన స్వీపర్లు వెయ్యి మందికి పైగానే వివిధ జిల్లాల్లో ఉన్నారు. జీవో జారీ అయి మూడు దశాబ్దాల పుణ్యకాలం గడిచినా నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు.

**-సంఘాలు చొరవ చూపాలి**

తమ సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాలు చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని స్వీపర్లు ఆవేదన చెందుతున్నారు. స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరు సమస్యను ప్రభుత్వాల ముందు పెట్టి ఉద్యమాలకు



ప్రజల నుంచి నైతిక మద్దతు పొందుతున్న ఉద్యోగ సంఘాలు, చర్చల సందర్భం లో తమ సమస్య పరిష్కారం కోసం ఉమ్మడి రాష్ట్రం నుంచీ గట్టిగా ప్రయత్నం చేయడం లేదనే భావన స్వీపర్లలో ఉంద. రాష్ట్ర ప్రభుత్వం స్వీపర్ల సమస్యను అవగాహన చేసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సముచిత నిర్ణయం తీసుకుని ఆ కుటుంబాలను ఆదుకుంటారని వేయి కళ్ళతో నిరీక్షిస్తున్నారు.

# గిరిజన మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

**-అర్హులందరికి ట్రైకార్ ద్వారా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు కొరకు రుణాలు**
**-ఆకర్షణీయంగా గిరిజన మ్యూజియం ఏర్పాటు అభినందనీయం**
**-రాష్ట్ర ఎస్టీ కో.పరేటివ్, ఫైనాన్స్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్**

భద్రాచలం, ప్రభాతవార్త :



ట్రైకార్ ద్వారా సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని జీవనోపాధి కల్పించుకుంటున్న గిరిజన మహిళలు మీరు స్థాపించుకున్న పరిశ్రమలు సక్రమంగా నడుపుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందటమే కాక పదిమందికి మార్గదర్శకులుగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తేజవాత్ బెల్లయ్య నాయక్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని శ్రీ లక్ష్మి గణపతి న్యూట్రిమిక్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఆయన సందర్శించి తయారు చేస్తున్న న్యూట్రిమిక్స్ పదార్థాల వివరాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో మార్కెటింగ్ సరిగా లేక మూతపడిన సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలను ఆర్థికంగా వెసులుబాటు కల్పించి తిరిగి ప్రారంభించుకోవడానికి ఐటీడీఏ ద్వారా చేయూత అందించినందున మహిళలు తప్పనిసరిగా ఈ పరిశ్రమలను బాగా నడిపి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. న్యూట్రిమిక్స్ తయారీ కోసం కొనుగోలు చేసే ముడి సరుకులు గ్రామాలలో హోల్సేల్ ధరలకు కొనుగోలు చేసి కల్తీ లేకుండా పదార్థాలను తయారుచేసి మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకుంటే ప్రతి పరిశ్రమ లాభాల బాటలో నడుస్తాయని, కొనుగోలు చేసిన ప్రతి ముడి సరుకు సంబంధించిన రికార్డులు సక్రమంగా నిర్వహించుకోవాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సందర్శించి మ్యూజియం లోపల గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన ప్రతి కళాఖండాలను పరిశీలించి రాబోయే తరానికి గిరిజన కల్చర్ యొక్క ప్రతి అంశం తెలిసే విధంగా మ్యూజియంను ముస్తాబు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అంతరించిపోతున్న గిరిజన ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు నేటి యువతకు అర్థమయ్యేలా అవగాహన కల్పించి గిరిజన సంస్కృతిని దేశ దేశాలకు విస్తరించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని అన్నారు. అనంతరం దమ్మక్క జాయింట్ లియాబిలిటీ గ్రూప్ మహిళలకు వారి వ్యాపారాన్ని విస్తరించుకోవడానికి రూ.5 లక్షల రూపాయల చెక్కును మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ట్రైకర్ మిషన్ మేనేజర్ లక్ష్మిప్రసాద్, ఎస్ఓ భాస్కర్, ఏవో సున్నం రాంబాబు, ఏటీడీవో అశోక్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు



# రంజాన్ పండుగ సందర్భంగా గిరిదర్బార్ రద్దు

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున ఐటీడీఏలోని గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రంజాన్ పండుగ సెలవు కాబట్టి ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా ఆదివాసి గిరిజన ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఐటీడీఏ కార్యాలయంకు రావద్దని ఆయన తెలిపారు.

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన పువ్వాళ్ళ

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 30 ప్రభాత వార్త**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్లో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లు ప్రతి ఏటా డివిజన్ పరిధిలోని ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా తోఫా పంపిణీ చేస్తారు. అందులో భాగంగా 46వ డివిజన్ ముస్లిం కుటుంబాలకు కార్పొరేటర్ తయారు చేయించిన రంజాన్ తోఫాను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం సంతోషదాయకమని తెలిపారు. అందరూ సోదర భావంతో మెలిగి పరోపకారం చేయాలని సూచించారు. పేద ప్రజల అభ్యున్నతే లక్ష యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని వారు తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సందర్భంగా తోఫా పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లను అభినందించారు. సమాజంలో అన్ని మతాలు సమానంగా



అందరూ అన్ని పండుగలలో భాగస్వాములు కావడమే మన దేశ విశిష్టత అని తెలిపారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి గారు మాట్లాడుతూ ముస్లిం కుటుంబాలకు మాకు తోచిన సాయం అందిద్దామని సదుద్దేశంతో ఈ తోఫా పంపిణీ చేస్తున్నామని, ప్రజలందరూ సంతోషంగా ఉండేలా అల్లా దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆశ్రిఫ్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నాయకులు కాటం కొమరయ్య, దేవర వెంకన్న, శనిగరం ఉప్పలయ్య, బాల్దే నాగేశ్వరరావు, కాటం యాదయ్య, అచ్చిని వెంకటేశ్వర్లు, గోనెల రవిశంకర్, చంద్రమ్మ, ఉపేంద్రమ్మ, గోనెల సునీత, చల్లా రమేష్, గోనెల రవిశంకర్, మీరా సాహెబ్, మీర్జా అజీజుల్లా బేగ్, మస్తాన్, కన్నం రమేష్, కేసోజు వీరాచారి, బుంగ శ్రీనివాస్, ఎరుకనబోయిన వెంకటేశ్వర్లు, షేక్ జానీమియా, పగిళ్ళ బుచ్చిబాబు, వేముల విజయ్, నజీర్, బొల్లక్క శ్రీను కెమిడీ యాదగిరి , గర్షకోటి కిషన్, మోటె జగదీష్, షేక్ మోయిన్, సెల్వం జ్ఞానేశ్వర్, భైరోజు సంతోష్, కర్రె వినోద్, కడగంచి అశోక్, సోమన బోయిన కుమార్, వెంకట్ తదితరులు

# అలరించిన ఉగాది కవి సమ్మేళనం

**ఖమ్మం కల్చరల్ మార్చి 30 ప్రభాతవార్త**

ఖమ్మం యఫ్ సి ఐ బై పాస్ రోడ్డులోని మైస్కూల్ లో వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం అలరించింది. బుక్కా సత్యనారాయణ అధ్యక్షతన ఆంగోతు జయవాసు సమన్వయ కర్తగా జరిగిన కవి సమ్మేళ్లనం ను ప్రారంభిస్తూ నేడుసమాజం అనేక రుగ్మతలతో అందకారం పులుముకుంటూ గ్రామాలు పట్టణాలు నగరాలు అనగరిక పోకడ లతో అత్సవ్యస్తంగా ఉందని, అభివృద్ధి పేరుతో అడవులు నదీ నదాలు భూమి ఆకాశం కాలుష్యం తో విషయం నింపుతూ మానవ మనుగడకు పెనుసవాలుగా నిలిచిందని లెనిన్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేస్తూ భవిష్యత్ కోసం మన రచనలు చైత్నన్య చేసే కృషి చేయాలని డ్రగ్స్ తాగుడు వంటి దు రాలవాట్లను వాటి అనర్థ లను తెలియజేసేలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాడ్నేట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజ హితం కోసం పనిచేసే సాహిత్య ఎల్లప్పుడూ ప్రజల గుండెలో నిలుస్తుందని ఆకోవకు చెందిన



సాహితీ వేత్తలు మా దగ్గర కవిసమ్మేళ్లనం నిర్వహించడం చాలా సంతోషం అంటూ ఎప్పుడైనా మా దగ్గర సాహిత్య సభలు జరుపుకోవడానికి స్వాగతి స్తామని తెలియజేశారు. కవి సమ్మేళ్లనం లో సి హెచ్ ఆంజనేయులు, శంకర్ రెడ్డి, యడవల్లి శైలజ, కె వసంత జెస్సన్, గాజుల భారతి, చిన్న హుస్సేన్, శోభనాద్రి, యువకవి గుడిసె రాజశేఖర్, వీరబాబు, నల్ల కృష్ణ, వేంకట నరసయ్య, చాగంటి కృష్ణ మూర్తి, వీరభద్రం, సంగమేశ్వర్ రావు, చారి, విజయ్ కుమార్ తదితరులు పాలుగోని తమ కవితాగానం తో సభను అలరింప జేశారు.

## భక్తిశ్రద్ధలతో ఉగాది

తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని భక్తి శ్రద్ధతో జరుపుకున్నారు. ప్రతి ఇంటిలో ఆరు రుచుల ఉగాది పచ్చడతో పండుగను సంబరంగా జరిపారు. నగరంలోని దేవాలయాలలో తెల్లవారు జామునుండే ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిపారు. నగరం లోని స్తంభాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం, రామాలయం, శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం, గుంటుమల్లేశ్వ రస్వామి దేవాలయం, సీతారామాం జనేయస్వామి దేవాలయం, కాల్వొడ్డు సత్యనాం యణస్వామి దేవాలయం, అభయాంజనేయ స్వామి దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి. సాయంత్రం వేళలో పలు దేవాలయాల్లో పంచాంగ శ్రవ ణం జరిపారు. తమ రాశుల గ్రహబలాలు ఆదాయ, వ్యయాలను తెలుసుకున్నారు. టేకులపల్లి వెంకటేశ్వరస్వామి మందిరంలో వాసవిక్లబ్ రోటరీనగర్ అధ్యక్షులు వేముల రామ్మోహన్రావు ఆధ్వర్యంలో పంచాగ శ్రవణం, గోసేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కడివెండి శ్రీనివాసరావు,

# విద్యతోనే విజయం : తుంబూరి దయాకర్‌రెడ్డి



**ఖమ్మం రూరల్, మార్చి 30, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో గల విశ్వవర్ధిని విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతోపాటు, నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం చదువు, పాటలు సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడపట్ల రమేష్, తమ్మినేని

## ఘనంగా విశ్వవర్ధిని విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



నవీన్, కొప్పుల చంద్రశేఖర్, గురునారాయణ, అంబటి సుబ్బారావు, గజ్జి వీరబాబు, ప్రిన్సిపాల్ బోడపట్ల సంధ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



# ఆకాశంలో తొంగిచూసిన షెవ్వాల్ నెలవంక


## నేడు ఈద్‌ఉల్‌ఫితర్ పర్వదినం

**ఖమ్మం కల్చరల్ మార్చి 30 ప్రభాతవార్త**

పరమ పవిత్రంగా భావించే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు ఆదివారం సాయంత్రం షవ్వాల్ నెలవంక కనిపించడంతో ఈద్ ఉల్ ఫితర్ ను సోమవారం జరుపుకుంటారు. గత నెల రోజులుగా ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కఠోక ఉపవాస దీక్షలు పాటించారు. మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయాన్నే నిద్రలేచి స్నానాలు ఆచరించి ప్రతి ఒక్కరూ చక్కగా కొత్త బట్టలు తొడుక్కొని ప్రవక్త సూచించిన విధంగా 3 నుంచి 5 ఖర్జురాలను తిని పాలు తాగి కలిసికట్టుగా నగరంలోని ఈద్గా మైదానానికి చేరు కుంటారుచేసుకుని ఈద్ ముబారక్ అని చెప్పుకుంటారు. బంధుమిత్రులను తన ఇంటికి ఆహ్వానించి సేమియా పాయసం అందిస్తారు మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ వేడుకల్లో హిందూ ముస్లింలు పాల్గొనడం విశేషం

# ఉగాది సందర్భంగా శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ఖమ్మం కల్చరల్ మార్చి 30 ప్రభాతవార్త :**



ఉగాది పర్వదినాన స్థానిక ప్రభాత్ టాకీస్ రోడ్డు రామాలయం ఎదురుగా గల శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో స్వామివారికి పంచామృతాభిషేకము , సహస్ర నాగవల్లి దళార్చన , విశేష పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ విశేష పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తాంజనేయ స్వామి వారిని సేవించి తీర్థప్రసాదాన్ని తీసుకొని స్వామివారి అనుగ్రహాన్ని పొందారని దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ గట్టు హరీష్ శర్మ తెలిపారు . ఆయురారోగ్యాలతో , సిరి సంపదలతో , ఆనందోత్సవంగా ఈ సంవత్సరం అంతా కొత్త కాంతులతో విరజిల్లాలని ఆకాంక్షి స్తూ భక్త యావత్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు . విశ్వావసుఖి నామ సంవత్సరం అనగా ఇది విశ్వ+వసు అనే 2 పదాల కలయిక . ఖివిశ్వం వాసయతిఖి అంటే విశ్వాసానికి నివాసాన్ని కలిగించినవాడు భగవంతుడు అని అర్థం . ఈ పేరు మహావిష్ణువుకూ వర్తిస్తుందని , శుభకారకుడైన శ్రీహరి పేరిట ఉన్న ఈ ఏడాది అందరిలో సంతోషాన్ని , ప్రేమానురాగాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో భక్తులు వసంత కుమార్ పంతంగి అశోక్ , దేవ దత్తు , వంశీకృష్ణ , అనిల్ కుమార్ , వాత్సల్య హాస్పిటల్ డాక్టర్ రాజ్ కుమార్ లు పాల్గొన్నారు .

## జాతర వేడుకలో మాజీ ఎమ్మెల్యే తాటి

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మండల పరిధిలోని శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని ఆదివారం దర్శించుకున్నారు. చిలకలగండి తిరునాళ్ళ నేపధ్యంలో తాటి అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఆలయ కమిటీ సభ్యులు తాటిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ చిలకలగండి అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి నలుమూలల తోరణాలు

**దమ్మపేట, మార్చి 30 ప్రభాతవార్త:**



మండల కేంద్రం దమ్మపేటలో రైతులు ఊరికి నలుమూలల ఆదివారం మామిడి తోరణాలు కట్టారు. తెలుగు సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రతీ ఏటా ఆనవాయితాగా ఊరికి అంతా మంచి జరగాలని, రాములవారి సన్నిధికి నడుచుకుంటూ వెళ్ళేవారందరూ క్షేమంగా వెళ్ళాలని కోరుకుంటూ రైతులు భక్తిశ్రద్ధలతో మామిడి తోరణాలు గ్రామానికి నలుమూలల కట్టారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

**చొప్పదండి ప్రభాతవార్త,**



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యమును జ్ఞాన సరస్వతి ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు ఘనంగా సన్మానించారు ఉగాది సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమారులు ఆశీర్వచ నాలను అందజేసి పట్టు వస్త్రాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గుర్రం నీరజ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందునాయకులు పెరుమండ్లగంగయ్య గౌడ్ మునగాల సుధాకర్ గౌడ్ పురం రాజేశం ముద్దం తిరుపతి గౌడ్ మద్దసాని రంగన్న ఆకుల సతీష్ గుర్రం రాజేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు గుర్రం ఆనంద్ రెడ్డి పుల్యాల లక్ష్మారెడ్డి తిప్పర్తి శ్రీనివాస్ కురుమచలం రత్నాకర్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జీఎం షాలేంరాజుకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**రుద్రంపూర్, మార్చి 30 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియా సింగరేణిలో అత్యధిక ఉత్పత్తి, రవాణా సాధించుటకు దిశా నిర్దేశం చేసిన జనరల్ మేనేజర్ శాలెం రాజు కు ఐ.ఎన్.టి.యు.సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి 11 ఏరియాలో అత్యధిక బొగ్గు ఉత్పత్తి సాధించి కొత్తగూడెం ఏరియా ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషిచేసిన కొత్తగూడెం ఏరియా సూపర్వైజర్లకు , ఉద్యోగులకు , అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కొత్తగూడెం ఏరియాలో వీకే 7 మైన్ అనుమతులు రావడానికి కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలియజేస్తూ వీకే 7 మైన్ సింగరేణి ఉద్యోగుల తోనే ఉత్పత్తి ప్రారంభించాలని కోరారు. గతంలో అనుమతులు ఆలస్యం అవుతున్న సందర్భంలో దూరప్రాంతాలకు డిప్యూటేషన్ పై పంపిన ఉద్యోగులను కొత్తగూడెం వీకే 7 మైన్ కి సర్దుబాటు చేయాలని కోరారు. సింగరేణి ఉద్యోగులకు అధికారులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో సింగరేణి పురోభివృద్ధికి జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని , కార్మికుల నూతన హక్కుల సాధన , ఆర్థిక ప్రయోజనాలను కాపాడే దిశగా ఐఎన్టీయూసీ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తున్న తెలియజేశారు.

## ఘనంగా షడ్వాహన సేవ ప్రారంభం

### - పాల్గొన్న ఎమ్మెల్యే కునంనేని

**కొత్తగూడెం టౌన్, మార్చి 30 ప్రభాతవార్త:**



దేవాదాయ ధర్మాదాయ శాఖ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణం,శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానంలో ఆదివారం రోజున



శ్రీ విశ్వావసు నామ సంవత్సరము ఉగాది పర్వదినము సందర్భముగా పూజలు చేశారు. సుప్రభాత సేవ, ప్రత్యేక అలంకరణ, ఆష్టోత్తర పూజలు, బ్రహ్మశ్రీ కొడమంచిలి రాధాకృష్ణ శర్మ చే విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రావణము నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగము మొదలగు కార్యక్రయములు జరిగినవి. సాయంత్రం శ్రీ స్వామివారి, అమ్మవార్ల షడ్వాహన సేవ(ఊరేగింపు) కార్యక్రమములు కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని, అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.






## ఆనందోత్సవాలతో ఉగాది పండుగ




**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 30:**

మణుగూరు మండలంలోని ప్రజలు ఆదివారం ఆనందోత్సవాలతో విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండగ జరుపుకున్నారు. మణుగూరు పట్టణంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు ఉగాది పచ్చడి అందజేశారు. ప్రతి గ్రామంలోని ప్రధాన ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆయా ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ నూతన సంవత్సరంలో తమ జాతక రాశి ఫలాలు ఎలా ఉన్నాయో ఆలయాల్లోని అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కాంక్షిస్తూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరులో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలంగాణ భవన్‌లో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, సంఘాల నాయకులు, అసోషియేషన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా..



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 30:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో ఐఎన్టీయూసీ బ్రాంచి కార్యదర్శి అబ్దుల్ రవూఫ్ ఆధ్వర్యంలో ఆదివారం నిరేపద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈకార్యక్రమంలో షాకీరా, ఆరీఫ్ పాషా, ఆసీఫ్ పాషా, ఆఫ్రిన్, గౌసియా, అస్సరున్నీసా బేగం, తస్లీమా, సింగరేణి సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఉగాది సందర్భంగా సాయంత్రం నిర్వహించిన పంచాంగ శ్రవణంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భాష్యం నవీన్ కుమార్ సింహాచలం జగన్మోహన్ స్వామి పంచాంగ శ్రవణాన్ని వినిపించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి ఆలయ కమిటీ సభ్యులతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ప్రాంగణంలో మరుగుదొడ్లు కావాలని కోరగా తక్షణమే నిర్మిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ నాయకులు పెరుమాండ్ల



గంగయ్య గౌడ్ పురం రాజేశం మునగాల సుధాకర్ గుర్రం రాజేందర్రెడ్డి కనమల్ల రాజశేఖర్ తోడేటి విద్యాసాగర్ కట్టెకోళ్ల లక్ష్మణ్ ఆకుల సతీష్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

## మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు

**చొప్పదండి; ప్రభాతవార్త,**



వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కె. నాగరాజు అన్నారు. ఆదివారం చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో పట్టణానికి చెందిన ఎస్బిఐ బ్యాంక్ క్లర్క్ పిట్టల అనూష తన తండ్రి లచ్చయ్య, నానమ్మ తాతయ్య వెంకటయ్య లక్ష్మి ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కమిషనర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర గ్రామాల నుండి చొప్పదండి పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల పిట్టల అనూష ని అభినందించారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఎస్బిఐ బ్యాంక్ క్లర్క్ కల్పన, అనుష కుటుంబ సభ్యులు రాజలక్ష్మి, మధు, రాజు, నాగరాజు, కొలిమికుంట మాజీ సర్పంచ్ మల్లేశం, పెద్దెల్లి శ్రీను,ప్రజలు ఉన్నారు.

## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్

చొప్పదండి ప్రభాతవార్త, పేదల కడుపులు నింపేందుకే రాష్ట్ర సర్కార్ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణం లోని పౌరసరఫరాల దుకాణం 72లో సన్నబియాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినలేక ఇబ్బందులు పడ్డారని నిరుపేదల కష్టాలు రేవంత్ రెడ్డికి తెలుసా అని అందుకే అర్హులైన వారికి ఇంటింటికి సన్నబియాన్ని అందిస్తున్నారని తెలిపారు ప్రజలు కడుపునిండా తిని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ



శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా నాయకులు గుర్రం రమేష్ గౌడ్ మునిగాల సుధాకర్ గౌడ్ ముద్దము తిరుపతి గౌడ్ కడారి శంకర్ మావురం రాములు షాప్ నిర్వాహకులు ఎస్సీ సెల్ నాయకులు కల్లపల్లి అజయ్ బాబు పాలూరి ప్రసాద్ తెలుగు రాజేందర్ చుక్కల లక్ష్మణ్ పోగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆలయాలలో పంచాంగం శ్రవణాలు

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలోని పలు ఆలయాలలో ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయాల అర్చకులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు ఈ మేరకు పట్టణంలోని జ్ఞాన సరస్వతి శివ కేశవాలయం శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం సాయిబాబా ఆలయం హనుమాన్ ఆలయం మార్కండేయ ఆలయం తదితర దేవాలయాలలో పంచాంగ శ్రవణాన్ని ఆలయ అర్చకులు వినిపించారు భక్తులు ప్రజలు ఆసక్తిగా పంచాంగ శ్రవణాలను తిలకించారు ఈ కార్యక్రమంలో మణికంఠ ఆలయ అధ్యక్షులు బుడిగ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ సభ్యులు బొడిగ వెంకన్న ఎలిగేటి రాములు గొల్లపల్లి శ్రావణ్ కుమార్ నల్లమోతు రామకృష్ణ కత్తి రమేష్ వెల్మ విజయేందర్ పూసాల భూమేష్ దండే లింగయ్య పిట్టల సత్యం అలుస లక్ష్మినారాయణ పిట్టల మల్లేశం వడ్లకొండ శ్రీనివాస్ తాటిపల్లి ఆఫీస్ శెట్టిపల్లి కిషన్ జాగిరి రాజు కిరణ్ దూసరము గుర్రం హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## టాయిలెట్లు నిర్మిస్తానని ఎమ్మెల్యే హామీ



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం లో టాయిలెట్లను అతి తొందరలోనే నిర్మిస్తానని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయ కమిటీ జ్ఞానసరస్వతి సేవాదళ్ సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడంతో ఆయన తక్షణమే స్పందించారు నెల రోజుల్లోపు నిర్మిస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఇల్లందు వాసీ ఓరేం కిరణ్ డాక్టరేట్

**ఇల్లందు, అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త :**



పట్టణం పరిధిలోని 23వ వార్డు,24 ఏరియాకి చెందిన ఓరం అశోక్ కుమార్, అనసూయ దంపతుల రెండవ కుమారుడు ఓరం కిరణ్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రా విభాగంలో సైంటిస్టుగా పనిచేస్తున్న ఓరం కిరణ్ కుమార్ కరీంనగర్ జిల్లా శనిగారం ప్రాజెక్టులో నీటి పారుదల, లభ్యత, ఉపయోగంపై జియోగ్రాఫి ఇన్ఫర్మేషన్ సిస్టం, రిమోట్ సెన్సింగ్ విధానాలపై పరిశోధనలు చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, జియోగ్రఫీ ఇన్ఫర్మేషన్ సిస్టం రిమోట్ సెన్సింగ్ వలన కలిగే ఉపయోగాల పైనా కరీంనగర్ జిల్లాలోని శనిగరం ప్రాజెక్టు నీటిపారుదల నిర్వహణ పై పరిశోధనలు చేసినట్లు తెలిపారు. తాను చేసిన పరిశోధనలకు ప్రొఫెసర్ గీతారెడ్డి అనంత్ సహాయ సహకారాలు, సూచనలు సలహాలు అందించారు అని తెలిపారు. ఈ సందర్భంగా గీతా రెడ్డి తో పాటు, ఇతర ప్రొఫెసర్లకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. చిన్ననాటి నుండి తన తల్లిదండ్రులు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించడం మూలాన దాని స్థాయికి ఎదగగలిగినట్లు తెలిపారు.తాను పొందిన ఈ డాక్టరేట్ ను స్వర్గస్తులైన తన తల్లి అనసూయకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. తాను ఈ స్థాయికి ఎదగటానికి తల్లిదండ్రులతో పాటు, సోదరులు సంతోష్,నవీన్, చెల్లి మానస, బావ మాధవరావు, జీవిత భాగస్వామి విశాలి లా, ఇతర కుటుంబ సభ్యులు సహాయ ప్రోత్సాహ మరువలేని మన్నారు. ఇది ఇలా ఉండగా కిరణ్ డాక్టర్ పొందిన సందర్భంగా తోటి ఉద్యోగులు, చిన్ననాటి స్నేహితులు ఏరియా పెద్దలు కిరణ్ కు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యేకు సన్మానం

**ఇల్లందు అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త:**



ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను స్వగృహంలో శాలువాతో సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆశీర్వాదం తీసుకున్న ఇల్లందు మండల పట్టణ నాయకులు లాయర్ సువర్ణపాక సత్యనారాయణ ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి, తదితరులు సీపీఐ పార్టీ మండల నాయకులు వడ్ల శ్రీను అప్పల మురళీ, ముడిగా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి కారకులను శిక్షించాలి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



ఆదివారం పెంతే కోస్తు ప్రార్థన మందిరంలో ప్రార్థన నిర్వహించే సందర్భంగా పగడాల ప్రవీణ్ కుమార్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు దేవుడు దీవించాలని కోరారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ టి బోయాజ్. కనకరాజు. చంద్రయ్య. కోటేష్. నరేష్. కృష్ణ. జెర్మియా. విష్ణు. యువరాజ్. హర్ష. సోనీ. అరుణ. విజయశాంతి. మణి అమ్మ. భారతి. అవనిజ. భాను. సరూప. లుదియా. సంధ్యా. అవంతిక తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారుల కల... సాకారం కానున్న వేళ...

**దమ్మపేట,ఏజెన్సీ, మార్చి 30 ప్రభాతవార్త :**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తుంది. తెల్ల రేషన్ కార్డుదారులకు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హుజూర్ నగర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ఉగాది పండుగ రోజు పేద రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కిలో రెండు రూపాయలకు తెల్ల రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అప్పటివరకు వరి అన్నం అంటే తెలియని ప్రజలు ఉండేవారని పెద్దలు చెబుతుండేవారు.ఆనాటి నుండి నేటి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రలలో ప్రభుత్వాలు మారిన అదే పథకం అమలు అవుతూ వచ్చింది.పేద ప్రజలకు వరి ధాన్యాన్ని పంపిణీ చేసి ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేసుకున్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాటి నుండి గత పాలకులు సన్న బియ్యం పేద రేషన్ కార్డు దారులకు పంపిణీ చేస్తామని చెప్పిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కార్యరూపం దాల్చలేదు.కానీ నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడంతో పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల నేడు సాకారం చేయనుంది.సన్న బియ్యం పంపిణీ చేసి పేద ప్రజల కు కాంగ్రెస్ ప్రభుత్వం మరింత చేరువయ్యే అవకాశం ఉంది.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ఇప్పటివరకు దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినలేక అమ్ముకుంటున్నారని అపవాది ఉంది.ప్రజలు నేడు సన్న బియ్యం అమ్ముకునే పరిస్థితి ఉండదు. దీనితో దోడ్డు బియ్యం దొంగ రవాణాకు పాల్పడే వారికి అడ్డుకట్ట పడడమే గాక పేద ప్రజల కల సాకారం కానుంది.

## చిలకలగండి ఆలయం వద్ద షెడ్‌ల నిర్మాణానికి భూమిపూజ

**అశ్వారావుపేట రూరల్, మార్చి 30 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ షెడ్‌ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ముత్యాలమ్మ తల్లి గుడివద్ద ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న షెడ్లు నిర్మాణానికి అడ్డంకులు తొలగి పోయి మొదటి అడుగు పడింది. భారీ వ్యయంతో షెడ్‌లు నిర్మించేందుకు గాను ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల నుండి పేదవారు కల్యాణ మండపాల్లో వివాహాలు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతుంటారు. వారికి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణం వద్ద చేపట్టే నిర్మాణాలలోనే వివాహాలు జరుపుకునేందుకు వెసులుబాటు కల్పించాలని జారె కోరారు. దీనికి దేవస్థాన కమిటి మాట్లాడుతూ తప్పకుండా పాటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, దేవస్థాన ఇఒ సూర్యప్రకాష్, చైర్మన్ నరాల శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 30 ప్రభాతవార్త:**



తెలుగు నూతన సంవత్సర వేడుకలు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా మగళవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం(ఉగాది) సందర్భంగా భక్తులు తెల్లవారు ఝామునుండే పలు ఆలయాల వద్దకు బారులు తీరారు. పట్టణ పరిధిలోని కన్యకాపరమేశ్వరి ఆలయం, కోనేటిచెరువు వద్దగల శివాలయం, బస్టాండ్ సెంటర్‌లోని లక్ష్మీగణపతి ఆలయం, రామాలయం, జంగారెడ్డిగూడెం రోడ్‌లోని శిరిడీ సాయిబాబ ఆలయం, భక్తాంజనేయ స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమాలు, అర్చనలు నిర్వహించారు. ఉగాది పర్వదినం నేపథ్యంలో ఇళ్ళ వద్ద గృహిణులు ఉగాది పచ్చడిని పంచుతూ తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పురోహితులు మేడూరి సాంబశివ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పంచాగ శ్రవణం చదివి వినిపించారు.

## శ్రీ కుంకుళ్ళమ్మ అలంకరణలో అమ్మవారు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయ తిరునాళ్ళ నేపథ్యంలో ఆదివారం అమ్మవారు భక్తులకు శ్రీ కుంకుళ్ళమ్మ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. జాతర 4వ రోజు అంతే కాకుండా ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని అమ్మవారికి కుంకమ పూజలు, నీరాజన మంత్రపుష్పములు, విశేష పూజలను పురోహితుల ఆద్వర్యంలో నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అశ్వారావుపేట మండలంతో పాటు దమ్మపేట, సత్తుపల్లి, ముల్కలపల్లి, వేలేరుపాడు, కుక్కునూరు, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు. మహిళలచే కోలాట నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. రాత్రి భక్తజనసందోహం మధ్య బాణసంచా కార్యక్రమాన్ని అద్భుతంగా జరిపారు.

## చిలకలగండి అమ్మవారిని దర్శించుకున్న మెచ్చా

**అశ్వారావుపేట రూరల్, మార్చి 30 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్‌పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మండల పరిధిలోని శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. చిలకలగండి తిరునాళ్ళ నేపథ్యంలో మెచ్చా అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఆలయ కమిటీ సభ్యులు మెచ్చాను సత్కరించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతర వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త:**

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మండల పరిధిలోని వినాయకపురంలో జరుగుతున్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి జాతర వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో జారె దంపతులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం జాతరలో కలియ తిరిగి పలువురిని ఆప్యాయంగా పలకరిస్తూ జాతర వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## చలివేంద్రం ఏర్పాటు

**దమ్మపేట, ఏజెన్సీ, మార్చి 30 ప్రభాతవార్త :**




స్థానిక మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట రామారావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు, బాటసారులకు, ద్విచక్రవాహర్దారులకు వేసవిలో దాహార్తిని తీర్చే విధంగా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రం, మేము సైతం ఫౌండర్ తంబళ్ల రవి,శ్రీనివాసరావు, జంగాల సర్వయ్య, బంధం చెన్నారావు, మురహరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలకు జాతర ఉత్సవ కమిటీ ఆహ్వానం

**దమ్మపేట, మార్చి30 ప్రభాతవార్త:**



ఏప్రిల్ 12వ తేదీ నుండి జరుగు బేతుపల్లిలోని అంకమ్మ తల్లి తిరుణాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కమిటీ సభ్యులు ఆహ్వానపత్రిక అందజేశారు. ఆదివారం మండలంలోని తుమ్మల స్వగ్రామం అయిన గండుగులపల్లిలో తుమ్మలను కమిటి సభ్యులు కలుసుకొని జాతర వేడుకలకు రావల్సిందిగా ఆహ్వానించారు. ఈ క్రమంలో మంత్రి తుమ్మల తిరుణాలకు సంబంధించిర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల లోకేశ్వరరావు, అజయ్‌బాబు, కొప్పుల వేణు, కొప్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను కలిసిన పలువురు నాయకులు

**దమ్మపేట, మార్చి30 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గండుగులపల్లిలోని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసానికి ఆదివారం పలువురు నాయకులు, కార్యకర్తలు క్యూకట్టారు. తెలుగు సంవత్సరాది ఉగాది పురష్కరించుకొని పలువురు ఉతమ్మలను కలుసుకొని ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మంత్రి తుమ్మల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో పండుగను జరుపుకున్నారు. కాగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు తుమ్మలను కలిసిన వారిలో ఉన్నారు.



# ఉగాది సందర్భంగా పూజారులచే ఆలయాల్లో పంచాంగ శ్రవణం

కారేపల్లి మార్చి 30 ప్రభాతవార్త :



ఉగాది పండుగ పర్వదిన సందర్భంగా మండలంలోని ఆలయాల్లో భక్తులచే ఆదివారం కిటకిటలాడాయి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిర్వాహకులచే ఏర్పాటుచేసిన ఉగాది పచ్చడిని అందజేశారు మండల పరిధిలోని కారేపల్లి శివాలయం మాదారంలో గల రామాలయం తోపాటు అనే ఆలయాల్లో జలాభిషేకాలు నిర్వహించి మామిడి తోరణాలతో అలంకరించి దేవుళ్లకు ప్రత్యేక అలంకరణలు నిర్వహించిన పూజలు చేశారు గ్రామాల్లోఇంటింటా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి తయారు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో వేద పండి తులు పంచాంగ శ్రవణం చేశారు. శ్రీ విశ్వావసునామ నామ సంవత్సరంలో ఏ రాశుల వారి జాతక ఫలం ఎలా ఉన్నది తెలియజేశారు. మాదారం రామాలయంలో జరిగిన పంచాంగ శ్రవణం లో పూజారి సురేష్ శర్మ మాట్లాడుతూపంచాంగం అంటే ఏమిటంటే.. తిథి, వారం, నక్షత్రం, యోగం, కారణం అనే ఐదు అంగములు కలది కనుక 'పంచాంగం' అంటా రన్నారు. మానవుల జీవితాల కాలంపైన, కాలం గ్రహాల సంచారంపైన ఆధారపడి ఉంటుందన్నారు. గ్రహాల సంచారంపై జ్యోతిష శాస్త్రం ఆధారపడి ఉందని తెలిపారు మనిషి జన్మించింది మొదలు మరణించే వరకూ గ్రహ సంచారం మీద ఆధారపడి ఉంటుంది. మనిషి జన్మించిన సమయం తిథి, వారం, నక్షత్రం బట్టి జాతక రచన జరుగుతుందన్నారుఉగాది రోజున పంచాంగం వినడం ఆనవాయితీ వస్తుందని. ప్రతి ఒక్కరూ తమ ఆదాయ, వ్యయాల గురించి మంచి చెడుల గురించి తెలుసుకోవాలని భావిస్తారన్నారు.ఉగాది ప్రత్యేకతల్లో ముఖ్యమైనది పచ్చడి.ఇది షడ్రుచుల సమ్మేళనం అని తెలిపారు. చేదు, కారం, తీపి, ఉప్పు, పులుపు, వగరును కలిగిన ఈ పచ్చడిలో శాస్త్రీయత, ఆధ్యాత్మికత మేళవించి ఉండటం విశేషమన్నారు.. ఈ షడ్రుచులు మన జీవితంలో కష్టం, సుఖం, దుఃఖం, సంతోషం, ఆనందం, బాధ ఇలాంటివన్నీ సర్వసాధారణమని, అన్నీ సమానంగా స్వీకరించి జీవితంలో ముందుకు సాగాలని చెప్పే ఆధ్యాత్మిక భావనకు ప్రతీకన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామస్తులు రైతులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి ర్యాలీ నిర్వహించిన పాస్టర్లు

**- పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ నిర్వహించాలి**

**- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**




కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :కామేపల్లి మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్‌లో శాంతి ర్యాలీ నిర్వహిం చారు. ఏపీలో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాప సూచికంగా శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. ప్రవీణ్ పగడాల కేసును పూర్తి స్థాయిలో ప్రభుత్వం విచారించాలని డిమాండ్ చేశారు. అది హత్య నా లేక రోడ్డు ప్రమాదమా అనే విషయాలను విచారించి నిర్ధారణ ఏపీ ప్రభుత్వం చేయాలని అనంతరం జరిగిన సమావేశంలో పాస్టర్లు డిమాండ్ చేశారు. సమగ్ర సర్వే దర్యాప్తు చేయాల ని అవసరమైతే సిబిఐ విచారణ జరిపించాలని కోరారు. మంచి వ్యక్తిని కోల్పో వడం ఎంతో మంది క్రైస్తవుల హృదయాల్లో బాధ నెలకుందని అన్నారు. నల్ల రిబ్బనులు ధరించి నిరసన తెలిపారు. ఈ ర్యాలీలో పాస్టర్ లు ఎస్.అబ్రహాము, విజయ బాబు, ఎలీషా, అబ్రహం, శ్యామ్ సుందర్, సుధాకర్, త్యాగరాజు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం

**- జాతర మహోత్సవంతో ఆధ్యాతిక వాతావరణం**

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, గ్రామస్తులు**

కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం భక్తులతో ఆదివారం కిటకిటలాడిపో యింది.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ నిర్వహణాధికారి భక్తులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో సాంప్రదాయబద్ధంగా జాతర మహోత్స వం నిర్వహిస్తుండ టంతో పెద్ద సంఖ్యలో భక్తజనం తరలిరావడంతో కిటకిటలాడి పోయింది.జాతరతో కోలాహా లంతో పాటు ఆధ్యాత్మిక వాతా వరణం సంతరించుకుంది.భ క్తులు ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు.మొక్కులు కూడా చెల్లించుకున్నారు. నూతన వాహనాలకు పూజలు చేశారు.ఈ మహోత్సవ వేడుక ల్లో ఇవో నల్లమోతు శేషయ్య,




పూజారి బాచిమంచి పుల్లయ్య శర్మ, జూనియర్ అసిస్టెంట్ బి. వరప్రసాద్,ఆలయ సిబ్బంది, లింగాల మాజీ ఎంపిటిసి రాంరెడ్డి జగన్నాథరెడ్డి, గింజల నరసింహారెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ, దేవేండ్ల రామకృష్ణ,తోటకూరి శివ య్యతదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.కాగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సింగరేణి రూరల్ సిఐ బి.తిరుపతిరెడ్డి, ఎస్సై బి.సాయికుమార్ సారథ్యంలో పోలీసులు బందో బస్తు నిర్వహించారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం లో విశ్వా వసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని వివిధ దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ప్రతి ఒక్కరు కొత్త దుస్తులు ధరించి ఒకరినొకరికి శుభాకాం క్షలు తెలుపుకున్నారు.ఇంటిం టా ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.వేదపండితులు పం చాంగ శ్రవణం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పాల్గొని విశ్వావసు నామ సంవత్సర ఫలితాలను,రాశి ఫలాలను ఆదాయ, వ్యయాలను, రాజ్య, పూజ, అవమానాలు, వర్షపాతము, పాడిపంటలు మొదలకు వివరాలు అన్ని అడిగి తెలుసుకున్నారు. హనుమాన్ చాలీషా పారా యణం కూడా నిర్వహించారు. కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని



ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం (ఐఎన్‌టియుసి) జిల్లా కార్యదర్శి బత్తుల రాంబాబు, వడ్డెర సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రాయల వీరన్న, విశ్వబ్రాహ్మణుల సంఘం మండల అధ్యక్షులు మోదేపల్లి పరమాత్మ చారి, జాస్తిపల్లి మాజీ ఉపసర్పంచ్ బత్తుల పుల్లయ్య, ఉప్పతల రాము, దేవేండ్ల వెంకన్న దర్శించుకుని పూజలు నిర్వహించారు. తమ తమ మొక్కులను కూడా చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువజనులు, భక్తులు తదితరులు విరివిగా పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## కొత్త లింగాల కోట మైసమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

కామేపల్లి, మార్చి 30 ప్రభాత వార్త :



కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ తల్లిని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆదివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో నల్లమోతు శేషయ్య, పూజారి బాచి మంచి పుల్లయ్య శర్మ, జూనియర్ అసిస్టెంట్ బి.వరప్రసాద్, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చ య్య,మండల ప్రధాన కార్యదర్శి కా ట్రాల రాంబాబు,మండల ఉ పాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివా సరావు,మండల ఉపాధ్యక్షులు సామ మోహన్ రెడ్డి,మండల నాయకులు అజ్మీరా రాజు నాయక్,రాయల చిన్న వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ జాతోట్ జాయ్ లూసి, బత్తు లపుల్లయ్య,బత్తుల వెంకట స్వామి,దుద్దుకూరి రాంబాబు, జెల్లి రాములు,మూడ్ శ్రీను, ధరవత్ రాందాస్ నాయక్, ధరవత్ సురేష్,అచ్చనాయక్, కిషన్,మంచలా వెంకన్న, చిప్పలపల్లి శ్రీనివాస్ రావు, ఆదూరి ప్రసాద్,పుచ్చకాయల ఉదయ్ కిరణ్,చల్ల రమేష్, చల్ల సతీష్,అప్పారావు తదితరులు పాల్గొన్నారు. తొలత కొత్త లింగాల క్రాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ప్రారంభించడం జరిగింది.

## ఫెన్సింగ్ రాళ్ళను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- బాధిత రైతు గుగులోత్ రమేష్**

కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం నెమలిపురి తండాలో ఫెన్సింగ్ రాళ్లను ధ్వంసం చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని రైతు గుగులోతు రమేష్ కోరారు.తన చేను చుట్టూ వేసిన ఫెన్సింగ్ రాళ్ళను తొలగించి ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.స్థానిక బుగ్గ వాగు నుంచి ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారే ఈ చర్యకు పాల్పడి ఉంటారని ఆయన పేర్కొన్నారు.ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణా ను సైతం అరికట్టాలని ఆయన కోరారు.

# పామాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేసిన మంత్రి తుమ్మల

## - భారీ ర్యాలీతో ఫ్యాక్టరీ ప్రదేశం వద్దకు వెళ్ళిన మంత్రి తుమ్మల

సత్తుపల్లి మార్చి 30 ప్రభాతవార్త :



సత్తుపల్లి నియోజకవర్గంలోని ఏంసూరు మండలం కల్లూరు గూడెం గ్రామంలో 150 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆయిల్ పేడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీకి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆయిల్ పెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆయిల్ పేడ్ ఎండి యాస్మిన్ భాష ఆయిల్ పెడ్ జనరల్ మేనేజర్ టి సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలోరాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చే ఆదివారం భూమి పూజ చేశారు. సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ చౌదరి వీరితోపాటు ప్రాజెక్ట్స్ మేనేజర్ ఎన్ శ్రీకాంత్ రెడ్డి జిల్లా ఆయిల్ పేట్ మేనేజర్ ఎం నాగబాబు అప్పారావుపేట ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు సిఐలు టి కిరణ్ ముత్తులింగం వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు జగన్ మోహన్ రావు అధికారులు అనధికారులు పాల్గొన్నారు. భారీ ర్యాలీలో మంత్రి తుమ్మల.. ఏంసూరు మండలం కల్లూరు గూడెంలో నూతనంగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన



కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు ఆయిల్ పేట్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి లు ఓపెన్ టాప్ జీబు పై ప్రజలకు అభివాదం చేస్తూ భారీ ర్యాలీగా ఫ్యాక్టరీ ప్రదేశం వద్దకు తరలి వెళ్లారు. మర్లపాడు రింగు సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలనాయకులు రైతులు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలి రాగా రెండు కిలోమీటర్ల పొడవునా ర్యాలీగా నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. ఈ ర్యాలీలో అగ్రభాగాన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరద చౌదరి కాంగ్రెస్ ప్రముఖులు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్న రామకృష్ణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వారపు శ్రీనివాస్ చల్లగుండ్ల నరసింహారావు గాదే చెన్నారావు పింగళి శామ్యూల్ దొడ్డ శ్రీనివాసరావు భీమిరెడ్డి సుబ్బారెడ్డి బండి గురునాథరెడ్డి వెల్ది జగన్మోహన్రావు ఫైజుద్దీన్ జంగా శ్రీనివాస్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సోమిరెడ్డి రాచూరు గంగరాజు నియోజకవర్గం లోని పలు మండలాల నుంచి పెద్ద ఎత్తున హాజరైన వారిలో ఉన్నారు.

# సభ సక్సెస్...

## - రైతులకు అభినందనలు తెలిపిన ఆయిల్ పేడ్...

సత్తుపల్లి మార్చి 30 ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లాలోని తొలి పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రభుత్వం సత్తుపల్లి నియోజకవర్గం ఏంసూరు మండలం కల్లూరు గ్రామం లో మంజూరు చేయటం జరిగింది. నూతనంగా 150 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వర్టికల్ స్టెరిలైజేషన్ అధునాతన టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ పామాయిల్ ఫ్యాక్టరీ భూమి పూజ చేయటానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు ఆయిల్ పేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదివారం లాంఛనంగా భూమి పూజ చేయడం జరిగింది. కరువు మండలం గా పేరు ఉన్న ఈ ప్రాంతంలో ఈ పామాయిల్ ఫ్యాక్టరీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో మంజూరు చేయించి



తొలిసారిగాని జిల్లాలో నిర్మిస్తున్న ఏకైక ఫ్యాక్టరీగా ఈ ప్రాంత రైతాంగానికి వరం కానుంది. ఉగాది పండుగ పర్వది నాన పామాయిల్ ఫ్యాక్టరీ కి భూమి పూజ చేయడం రైతాంగానికి వరం లాంటిదని రాష్ట్రంలో ఇది నాలుగో పామాయిల్ ఫ్యాక్టరీ అని ఆయిల్ ఫీడ్ ఎండి యాస్మిన్ భాష అన్నారు. కార్యక్రమం అనుకున్న సమయం కంటే ఒక గంట ఆలస్యం అయినప్పటికీ అయ్యేంతవరకు రైతులు ఓపిగ్గా వేచి ఉన్నారు.గత నాలుగు రోజుల నుంచి వేసవిఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నప్పటికీ రైతులు ఈ భూమి పూజ కార్యక్రమానికి నలుమూలల నుంచిపెద్ద ఎత్తున తరలివచ్చి సభ విజయవంతం చేయటాన్ని ఆయిల్ పేడ్ ఎండి యాస్మిన్ భాష జనరల్ మేనేజర్ టీ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్స్ మేనేజర్ ఎన్ శ్రీకాంత్ రెడ్డి ఆయిల్ పేట్ జిల్లా మేనేజర్ నాగబాబు లు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.


# కారుణ్య గిరి కొండకు శిలువ యాత్ర

## - పది కిలోమీటర్లు పాదయాత్ర

కల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త:

కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చ్ రేవ రెండ్ ఫాదర్ సురేష్ జోష్ ఆధ్వర్యంలో అదివారం ఉదయం చర్చి ప్రాంగణం నుండి ప్రధాన రహదారి మీదుగా పడమటి లోకవరం వద్ద ఉన్న కారుణ్య గిరి కొండకు సుమారు 500 మంది క్రైస్తవులు, ఉపవాస దీక్షా పరులు ఏసు ప్రభు ను శిలువ వేయుటకు ముందు అనుభవించిన కఠోర శ్రమలను ధ్యానం చేసుకుంటూ పాదయాత్ర కొనసాగింది. అనంతరం కారుణ్య గిరి కొండ పైన సాయంత్రం 4 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఉపవాస ప్రార్థనలో కన్య స్త్రీలు, సంఘ క్రైస్తవులు పాల్గొన్నారు.








# ఆర్టీసీ అభిమాని మజ్జిగ దాతృత్వం

కల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త :



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ సిబ్బందికి, ప్రయాణికులకు కచ్చితంగా వేసవిలో మజ్జిగ పంపిణీ చేయాలని సంకల్పంతో ఆదివారం పేరు తెలుపుటకు ఇష్టపడని ఆర్టీసీ అభిమాని ఒకరు ఉచితంగా కల్లూరు బస్టాండ్ లో మజ్జిగ పంపిణీ కి ఆర్థిక సహకారం అందించారు. మజ్జిగ పంపిణీకి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకు టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరఫున, ప్రత్యేకమైన అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో పంచాంగ శ్రవణం

**మల్యాల, ప్రభాత వార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ



స్వామి ఆలయంలో ఉగాది పురస్కరించుకొని శ్రీ విశ్వ వసు సంవత్సర వేడుకలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో నూతన సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించారు, కార్యక్రమ లో చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు, అంతేకాకుండా ఆలయంలో 36 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు, కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్‌రావు తో పాటు అర్చకులు ఆలయ అధికారులు పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్ర కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ విశ్వ వసు సంవత్సర సందర్భంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి శ్రీ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు,



## ఘనంగా ఉగాది వేడుకలు-పంచాగ శ్రవణం



*నేలకొండపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:*
శ్రీవిశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని వివిధ





దేవాలయాలలోను, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యలయంలోను ఉగాది పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, కార్యదర్శి కొత్త వేణుబాబు ఆధ్వర్యంలో కోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు గ్రామ పురోహితులు పంతంగి పవన్‌కుమార్‌శర్మ పంచాంగ శ్రవణం చేసారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, కార్యదర్శి యర్రా నాగేశ్వరరావు, కోశాధికారి మాటూరి సుబ్రమణ్యం, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు గెల్లా జగన్‌మోహన్‌రావు, కొత్త రమేష్, అప్పన ధనుంజయరావు, మందడపు మురళీకృష్ణ, వంగవీటి నాగేశ్వరరావు, కందిమళ్ళ హరిబాబు, దేవరశెట్టి లక్ష్మణరావు, మేళ్ళచెరువు సర్వేశ్వరరావు, బోనగిరి రామశేషయ్య, రాయపూడి శ్రీనివాసరావు, గెల్లా వెంకటేశ్వరరావు, దోసపాటి అచ్యుతరామయ్య, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, గెల్లా కృష్ణారావు, గెల్లా రామ్మోహన్‌రావు, కొప్పు కృష్ణమూర్తి, గెల్లా జనార్దన్‌రావు, అయ్యప్ప శ్రీను, కనమర్లపూడి శ్రీధర్, షరాబు పవన్‌కుమార్, కొత్త క్రాంతి కిరణ్, అప్పన కార్తీక్, మాజీ ఎంపిటిసి మెంబర్‌లు రేగూరి వాసవి, దోసపాటి కల్పన, మేళ్ళచెరువు అరుణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందచేసారు. అలాగే, భక్తరామదాసు ధ్యాన మందిరం నందు అర్చకులు సౌమిత్రి రమేష్ పంచాంగ శ్రవణం చేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాదు, వాసం లక్ష్మయ్య, మన్నె కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు ఆదేవాలయం అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు పంచాంగ శ్రవణం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, పాలకమండలి సభ్యులు అనంతు సత్యనారాయణ, రాంబాబు, సీతారాములు, దేవదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకళ్యాణి, పలువురు భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, స్దానిక మండల బిఆర్ఎస్ పార్టీ కార్యలయం నందు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో వేదపండితులు పంచాంగ శ్రవణం చేసి వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, గొలుసు రవి, ఎండి వాజిద్, కమదన ప్రవీణ్, అనగాని నర్సింహరావు, బట్టపోతుల ప్రకాశం, సిరికొండ రమేష్, పగిడకత్తుల రాంబాబు, కొండా కనకప్రసాదు, కాటూరి ప్రసాదు, దాసరి ఉదయ్, లింగం యలమంద, కాసాని వెంకటేష్, ఖమ్మం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## రామానుజవరంలో ఉగాది సంబరాలు

*తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త*



మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా ఓ చిన్నారి తన తాతయ్య చిత్రపటానికి పూజలు నిర్వహించింది. తన తాతయ్య యన్నం సత్యనారాయణరెడ్డి మృతిచెందగా ఆయన చిత్రపటానికి మనుమరాలు యన్నం సత్య ఉద్విత, యన్నం సీతమ్మ ఉగాది పండుగ నాడు పూజలు నిర్వహించి చిత్రపటానికి పూజలు నిర్వహించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్ధిక సహాయం



*కూసుమంచి, మార్చి 30 (ప్రభాతవార్త) :*
మండలంలోని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య ఆర్థిక చేయూత అందించారు. ఇటీవల గుంజా ఆనంద్ మహేష్ అనే యువకుడు గ్యాస్ట్రో సమస్యతో అకస్మాత్తుగా మరణించారు. నిరుపేద కుటుంబం కావడం, కుటుంబానికి ఆధారమైన ఆ యువకుడు చనిపోవడంతో ఆ కుటుంబం దశదినకర్మ చేసేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పెండ్ర అంజయ్య ఆ యువకుడు ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించారు. అనంతరం ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపగాని వీరబాబు, కత్తి శ్యామ్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గ్రామస్తులు వల్లెపు సంగయ్య, వల్లెపు గోపయ్య, రాజు, వెంకట్రావు, గోపి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో పూజలు - పంచాంగం చెప్పిన అర్చకులు..




*కూసుమంచి, మార్చి 30 (ప్రభాతవార్త) :*
తెలుగు సంవత్సరాది పర్వదినం సందర్భంగా కూసుమంచి మండలంలో ఆదివారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి ఆరగించారు. కూసుమంచి రామాలయంలో ఆలయ అర్చకులు శేషగిరి శర్మ పంచాంగ శ్రవణం



చేశారు. ఈ ఏడాది వర్షాలకు ఇబ్బంది లేదని పంటలు సంవృద్ధిగా పండుతాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు. ఆలయాల్లో పంచాంగ శ్రవణం..ఉగాది పండుగ పురస్కరించుకుని మండలంలోని ఆయా ప్రధాన ఆలయాల్లో పూజారులు తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా పంచాంగం భవిష్యవాణి చెప్పారు. కూసుమంచి గ్రామంలోని రామాలయంలో శేషగిరి శర్మ, జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చిలకమర్రి సీతారామానుజచార్యులు, జనార్ధన్ చార్యులు, జీళ్ళచెరువు రామాలయంలో ముడుంబ శ్రీమన్నారాయణ, సాయి, చిలకమర్రి స్వామినాథ్, కిష్టాపురంలో రంగబాలాజీ, నాయకన్ గూడెం లో శ్రీధర్ భట్టార్, పెరికసింగారంలో అన్ని దేవాలయాల్లో దేవాలయ ప్రధాన అర్చకులు పంచాంగం శ్రవణం చదివి వినిపించారు.

## రంగం బంజర్‌లో చలి వేంద్రం ప్రారంభం

*తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త*



మండల పరిధిలోని రంగం బంజర గ్రామ పంచాయితీ పరిధిలో ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం చలి వేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సగుర్తి రామారావు, దేవరపల్లి శ్రీనివాసరావు, పాగలపాటి నరసింహారావు, గ్రామ సెక్రటరీ తోట పానకాలు, దేవరపల్లి రాజేష్, బొగ్గుల అంజిరెడ్డి, పగడాల లచ్చిరెడ్డి, ధర్మసోత్ దశరథ్ నాయక్, కిరణ్, తాటి అప్పారావు, రవీందర్‌రెడ్డి, కోట పానకాలు, కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగరాజు, పిచ్చయ్య, గణేష్, రంగా, యూత్ పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఆజాద్ ప్రభంజనం



*కూసుమంచి, మార్చి 30 (ప్రభాతవార్త) :*
సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కూసుమంచిలోని అజాద్ కోచింగ్ సెంటర్, విజ్ఞాన్ విజన్ పాఠశాల ప్రభంజనం సృష్టించింది. . సైనిక్ పాఠశాల, బ్యాక్ లాగ్ గురుకుల ఫలితాలలో రాష్ట్రస్తాయి లో 3వ ర్యాంకును ఆజాద్ కోచింగ్ సెంటర్, విజ్ఞాన్ విజన్ పాఠశాల సాధించింది. ఐతగాని కుషాల్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకును సాధించగా, పాఠశాల కరస్పాండెంట్, ఇంచార్జ్, ఉపాధ్యాయులు అభినందించారు. 10మంది విద్యార్థులకు మంచి ర్యాంకులు వచ్చాయి. పాఠశాల కరెస్పాండంట్ ఎండీ.కలీం, ప్రిన్సిపాల్ అజాహరుద్దీన్ మహమ్మద్, ఇంచార్జ్ జానీ పాఠశాల అవరణంలో సంబరాలు చేశారు. నవోదయ విద్యాలయాల 6వ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో విజ్ఞాన విజన్ పాఠశాల విద్యార్థులు 14 మంది సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. ఇది ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషిగా చైర్మన్ జానిమియా మహమ్మద్ కొనియాడారు. వచ్చే విద్యాసంవత్సరానికి లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభం అయినట్లుగా ప్రిన్సిపాల్ తెలియజేసారు. కార్యక్రమంలో డైరెక్టర్, అబ్దుల్ ఆజాద్, సబిహా అంజూమ్, ఇంచార్జ్ ఉదయ్, సమతా, ఉపాధ్యాయులు కోటేశ్వర్ రావు, మాధవి, అపర్ణ, శోభ, వెంకన్న, నిహర్ష, పాల్గొన్నారు.

## ధాన్యం కొలుగోలు కేంద్రం ప్రారంభం



*కూసుమంచి, మార్చి 30 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండల పరిధిలోని జక్కేపల్లి గ్రామంలో ఆదివారం వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు నల్లబోలు చంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నల్లబోలు చంద్రారెడ్డి, సొసైటీ సీఓ వీరారెడ్డి, సొసైటీ డైరెక్టర్, గ్రామస్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

*ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :*



రంజాన్ పండుగ సందర్భంగా ఆదివారం ఖమ్మం జిల్లా గ్రానైట్ అండ్ మార్క్ అసోసియేషన్ సెక్రటరీ రంజాన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపవిత్ర మాసం ముస్లిం సోదరుల పవిత్ర మాసమైన రంజాన్ పండుగ కు ముస్లిం సోదరులకు కఠినమైన ఉపవాస దీక్షను చేపట్టి ఆ అల్లాను మనస్ఫూర్తిగా స్మరిస్తారన్నారు.నెల రోజులు ఉపవాస ప్రార్థనలు చేస్తూ దేశం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అల్లాను ప్రార్థిస్తూ ఉపవాస దీక్ష చేసిన ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందిస్తా

## సన్న బియ్యంతో పాటు ఇందిరమ్మ అభయ హస్తం

### గ్రామస్తులతో డిప్యూటీ సీఎం ఆత్మీయ పలకరింపులు



మధిర(ఎర్రుపాలెం) మార్చి 30 ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని



ఎరుపాలెం మండలం మాచవరం, గుంటుపల్లి గోపవరం, ఎర్రుపాలెం గ్రామాలలో ఆయన ఉగాది వేడుకలను గ్రామస్తులతో కలిసి పంచుకున్నారు. కాచవరం గ్రామానికి చేరుకున్న ఆయనకు పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కేషు నరసమ్మ ను ఆమె ఇంటికి వెళ్లి పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రజలతో సమావేశమైన ఆయన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో పడ్డాయా,..మీ అందరికీ జీరో బిల్లులు వస్తున్నాయా..వంట గ్యాస్ సబ్సిడీ డబ్బులు పడుతున్నాయా అంటూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల హామీల లో భాగంగా గృహజ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న క్రమంలో. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వాడుతున్న గృహ వినియోగదారులకు జీరో బిల్ వస్తున్నదన్నారు. వీరికి సంబంధించిన డబ్బులను ప్రతినెల ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తున్నదన్నారు. ఈ పథకం ద్వారా 90!! వరకు గృహాలు లబ్ధి పొందుతున్నామని గ్రామస్తులు డిప్యూటీ సీఎంకు తెలిపారు., గత ప్రభుత్వంలో కంటే మన ప్రభుత్వం విద్యుత్తు సరఫరా చాలా నాణ్యతగా ఇస్తున్నదని రైతులు పేర్కొన్నారు. మహాలక్ష్మి ౖ పథకం కింద వంటగ్యాసు సిలిండర్ ప్రభుత్వం 500 రూపాయలకే ఇస్తుందని, సబ్సిడీ డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో పడుతున్నయా అని మహిళలను ఆరా తీశారు. గ్రామంలో 90 మంది కుటుంబాలకు వంట గ్యాస్ సబ్సిడీ డబ్బులు వచ్చాయని మహిళలు ఆయనకు తెలిపారు. పొదుపు సంఘం లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ డైరీ పథకంలో సబ్సిడీపై గేదెలను ఇస్తామని భట్టి విక్రమార్క మహిళలకు తెలిపారు . కాచవరం గ్రామంలో రేషన్ షాపు లేనందున లక్ష్మాపురం గ్రామానికి వెళ్లి తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని గ్రామంలోనే రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కొంతమంది మహిళలు తమకు ఇల్లు లేవని ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి అయ్యిందని గ్రామంలో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేనటువంటి వారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను పంపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడం



జరుగుతుందని భ ట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, రానున్న రోజుల్లో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులను ఇందిరమ్మ అభయహస్తం కింద పంపిణీ చేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఉగాది పర్వదినం నాడు నియోజకవర్గ ప్రజల తో కలవడం ఆత్మీయంగా కలవడం ఆనందంగా ఉన్నదని డిప్యూటీ సీఎం ప్రజలతో నాయకులతో అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి, వేజెండ్ల సాయి, భాషతోపాటు ఆయా గ్రామాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భట్టిని చూసి చెమర్చిన వృద్ధురాలి కళ్ళు

### ఆలింగనం చేసుకుని ఆత్మీయంగా పలకరించిన డిప్యూటీ సీఎం

ఎర్రుపాలెం మార్చి 30 ప్రభాతవార్త

ఉగాది పర్వదినం నాడు ఎర్రుపాలెం మండలం కాచవరం గ్రామానికి వచ్చి తన ఇంటికి వచ్చిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను చూసి వృద్ధురాలైన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కేసు నరసమ్మ భావోద్వేగానికి గురి అయింది. భట్టి విక్రమార్క అంటే ఎనలేని అభిమానం కలిగిన ఆమె భావోద్వేగంతో మాట్లాడుతూఎన్నో రోజులుగా నిన్ను చూడాలని ఆశతో ఉన్నాను... ఎండలు మండుతుండడంతో ప్రాణం బాగుండడం లేదు.. నిన్ను చూస్తానో.. చూడనో అనుకున్నా. నెల రోజుల నుంచి నిన్ను చూడాలని ప్రాణం కొట్టుకుంటున్నది. అంటూ తన అభిమానాన్ని చాటుకుంది. సార్ వస్తే నా ఇంటికి తీసుకు రమ్మని మన నాయకులకు చెప్పాను. పండుగ రోజున నన్ను చూడడానికి నా ఇంటికి వచ్చి పలకరించినవ్. నాకు చాలా ఆనందంగా ఉంది అంటూ ఆమె ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను ఆలింగనం చేసుకుని ఆనంద భాష్పాలు



రాల్సింది. తనను ఆలింగనం చేసుకున్న ఆమెను. ..నరసమ్మ గారు ఎలా ఉన్నారు? బాగున్నావా? ఆరోగ్యం ఎట్లా ఉంది అంటూ ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితి గురించి డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజలతో కలిసి ఆయన మాట్లాడారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అపార్ట్మెంట్లో భారీ అగ్నిప్రమాదం

క్రైమ్ ఖమ్మం మార్చి 30 ప్రభాతవార్త :

ఉగాది పండుగ విషాదాన్ని మిగిల్చింది, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగింది, ఖమ్మం నగరంలోని బురాన్ పురం రవీంద్రనాథ్ ఠాగూర్ పిన్ని టవర్స్ అపార్ట్మెంట్లో ఆదివారం మంటలు చెల రేగాయి, ఈ ప్లాట్లో మూడో అంతస్తులో నివసిస్తున్న ప్లాట్ యజమాని కోవూరు సత్తిరెడ్డి ఈ మేరకు ప్రమాదం చోటు చేసుకున్న వివరాలను పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నే ప్రమాదం జరగడంతో భారీ ఎత్తున నష్టపోయినట్లు పేర్కొన్నాడు, ఉగాది పండగ కావడంతో పూజ గదిలో దీపం పెట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు, అపార్ట్మెంట్లో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో సమీపంలో ఉన్న మరో ప్లాట్ యజమానులు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు, అక్కడ చేరుకున్న ఆ శాఖ అధికారులు సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు, ఈ ప్లాట్ కొత్తది కావడంతో ప్లాట్ యజమాని ఎవరు కూడా అందులో ఉండడం లేదు, ప్లాట్ లోని అగ్నిప్రమాదంలో ఫర్నిచర్ కబోర్డ్ లు సీలింగ్ ఫ్యాన్లు గోడలు మొత్తం మంటల్లో పూర్తిగా ధ్వంసం అయ్యాయి, ఈ ప్రమాదంలో సుమారు 50 లక్షల మేరకు నష్టం వాటిలిందని తెలిపారు, ఫైర్ సిబ్బంది రెస్క్యూటీ ౖబృందం సమయ



స్ఫూర్తితో వ్యవహరించారు, మంటలు వ్యాపించిన సమయంలో దట్టమైన పొగ కమ్ముకోవడంతో అపార్ట్మెంట్లోని ప్లాట్లోని సామాగ్రి లేకపో వడంతో ఊపిరి పీల్చుకున్నారు, ప్రాణ నష్టం జరగనప్పటికీ ఆ ప్రాంతంలో నివసిస్తున్న వాసులు ఊపిరీ పీల్చు కున్నారు, రెస్క్యూ ఆపరేషన్ పోలీస్ శాఖ అగ్నినాపక శాఖ బృందం సంయుక్తంగా మంటలను అదుపు చేయడంలో కీలకంగా వ్యవహరించారు, బాధితుడు సత్తిరెడ్డి ఆదివారం రాత్రి ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ బొమ్మెర బాలకృష్ణకు ఫిర్యాదు చేశారు

# గ్రూప్ I ఫలితాల్లో సత్తా చాటిన రాహుల్

### ఆరు సంవత్సరాల శ్రమ ఫలించింది
### ఆ కుటుంబంలో ఉగాది సంబరాలు





తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త

ఆరు సంవత్సరాల కఠోర శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం వెరశి ఆదివారం ఆ కుటుంబంలో ఉగాది పండుగ సందడి నెలకొంది. ఆదివారం పిజి, పిఎస్ఈ గ్రూప్ 1 ఫలితాలు ప్రభుత్వం వెల్లడించగా 467.5 మార్కులు సాధించగా మల్టీ జోన్‌లో 115వ ర్యాంక్, రాష్ట్ర వ్యాప్తంగా 232వ ర్యాంక్ సాధించడంతో ఆర్డిఓ లేదా డిఎస్పి ఉద్యోగం పొందే అవకాశం స్పష్టంగా ఉంది.

తల్లాడకు చెందిన చింతా రాహుల్ 1 నుండి 4 వరకు యూనివర్శల్ విద్యాలయం, 5 నుండి 10వ తరగతి వరకు కేంద్రీయ విశ్వ విద్యాలయంలో, ఇంటర్ హైదరాబాద్, బీటెక్ మల్లారెడ్డి కళాశాలలో పూర్తి చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం రాగా తల్లిదండ్రులు చింతా రాజు, చంద్రకళలు తమ కుమారుడి తెలివితేటలు గమనించి ఢిల్లీలోని వాజీరామ్ రవి వద్ద శిక్షణ నిమిత్తం చేర్పించారు. తండ్రి రాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఏన్కూరు మండలంలో పీఆర్‌టియూ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఎప్పటికప్పుడు కుమారుడికి సలహాలు ఇస్తూ కుమారుడిని ఉన్నత స్థానంలో చూడటం కోసం చేసిన శ్రమ ఫలించడంతో ఆ కుటుంబంలో ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మొదటి నుండి రాహుల్ చదువులో ముందుండే వారు. రాహుల్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాకముందు ఓ దినపత్రికలో జర్నలిస్టుగా పనిచేశారు.

### తన కోరిక నెరవేరింది :: తండ్రి రాజు బావోద్వేగం

తన కుమారుడిని ఉన్నత ఉద్యోగంలో చూడాలనే కోరిక ఉగాది నాడు నెరవేరిందని రాహుల్ తండ్రి రాజు ప్రభాతవార్తతో అన్నారు. తన తండ్రి పోస్ట్‌మాస్టర్‌గా పనిచేసి పదవీ విరమణ సమయంలో తాను ఎస్‌జిటి ఉపాధ్యాయుడిగా ఎంపిక కాగా నేను ఐదు నెలల్లో పదవీ విరమణ చేయనుండగా నా కుమారుడికి ఉన్నత ఉద్యోగం రానుందని తన తల్లిదండ్రులు జీవించి ఉన్నట్లయితే ఎంతో సంతోషించే వారని రాజు భావోద్వేగానికి లోనయ్యారు. రాహుల్ ఫోన్‌కు ఎంపికైన విషయం తెలియడంతో పలువురు రాజు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలో మరో ఇద్దరికి కూడా గ్రూప్ 1 పోస్ట్ దక్కే అవకాశం ఉంది.

# జక్కంపూడి కుటుంబంతో గడిపిన తుమ్మల



తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త

జక్కంపూడి కుటుంబానికి రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి పూర్తి అండదండలు అందిస్తామని ప్రకటన చేయడంతో పాటు వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులతో గడపటాన్ని చూస్తే జక్కంపూడిపై తుమ్మలకు ఎంత అభిమానం ఉందో అర్ధమౌతోంది.

జక్కంపూడి విగ్రహావిష్కరణకు అనుకున్న సమయానికి ముందే బిల్లుపాడు చేరుకోవడంతో పాటు ఇద్దరికున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేయడంతో పాటు తన చివరి కోరిక అయిన పెద్ద కుమారుడు కిషోర్‌కు పూర్తి దండలు అందిస్తానని తండ్రికి మాట ఇచ్చిన విషయం విగ్రహావిష్కరణలో వెల్లడించడంతో పాటు ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులు లేని లోటును తుమ్మల కుటుంబ సభ్యులతో గడిపి ఈ ఆరు నెలలో కాలంలో ఉన్న యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జక్కంపూడి కుమారులతో పాటు జక్కంపూడి చెల్లెళ్ళు, తమ్ముడితో కూడా తుమ్మల ఆప్యాయంగా మాట్లాడుతూ వారితో కలిసి భోజనం చేశారు. జక్కంపూడి లేని లోటును తీర్చలేనని తన వంతు సహకారం మాత్రం కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.